ఆంధ్రమహిళ



16వ జన్మదినం

మార్చి 19:0

SIXTEENTH YEAR OF PUBLICATION

ఉగాదిపండుగకు

అందమైన ఆంధ్రా

"కోప్ - ఫాబ్రిక్సు"

ధరించండి

అవి ఎక్కువ మన్నికకు

తక్కువ ధరలకు

పక్కా రంగులకు

సొగసైన నేతకు

ప్రసిద్ధిగాంచినవి

♦ ♦ ♦

మా విక్రయశాలలు, ఆంధ్ర ప్రదేశమంతటనూ, మరియు మద్రాసు
బెంగుళూరు, పర్లాకిమిడి, బరంపురం, కటక్ నగరములలో కలవు.

ఆంధ్ర దేశ

చేనేత సహకార సంఘము

విజయవాడ 2.



ఆంధ్ర మహిళ

16 వ జన్మదిన సమర్పణ

వ్యవస్థాపకురాలు :

శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్

	....	సంపాదకీయం
మహిళాసభ చరిత్ర	....	...
వాసవదత్త	...	దేశ్‌ముఖ్
సుభద్రార్జునీయం	....	"రజని"
కృష్ణరాజసాగర్	...	దేశ్‌ముఖ్
చిత్రజగతి	...	యశోద
ఆనందవనం	....	పి. యస్. గోపాల్
శారదాస్తుతి	....	బాలశ్రీ
కడలి సందేశం	....	కూచి సీతాదేవి
ప్రపంచ కథలు	....	యశోదాదేవి
సంపద	...	ఉషారాణి
హాస్యం	...	లక్ష్మీరఘురామ్
మహాశ్వేత	....	దాశరథి

మార్చి 1960


విజయ వంతముగా
నడచుచున్న
చిత్రము
నమ్మినబంటు
డైరెక్షన్
ఆదుర్తి

ఆంధ్రమహిళ

సంపుటి 16 :: మార్చి 60, :: సంచిక 3

ఆంధ్ర మహిళకు నేడు 16 వ జన్మదినము. ఈ పదహారు సంవత్సరాలలో మేము సాధించ గలిగిందేమిటి?

"మీ మహిళలో అల్లరి చిల్లర విషయాలుండవు. ఏలక్ష్యాన్ని సాధించడానికి మీ సభ స్థాపించారో దానికి అనువుగానే మీ పత్రికగూడా నడుస్తోంది" అని మా మిత్రులంటారు.

"ఏమిటండీ, కాస్త ఆకర్షణీయంగా చేయలేరూ మీ మాసపత్రికని? త్రివర్ణముఖ చిత్రము. నాలుగు ముచ్చటైన కథలు, ఘాటైన వ్యాఖ్యలు— ఏమైనా వుంటేగా?" అంటారు మరికొందరు మిత్రులు.

అవును-- మా ఆంధ్ర మహిళ బాగుంది, బాగాలేదుకూడాను.

16 సంవత్సరాలు అంతరాయంలేకుండా ఆంధ్ర మహిళను నడపగలిగాము అని గర్వమూ వుంది, ఇన్నేళ్ల అనుభవము వున్నా ఆంధ్ర మహిళను సుప్రసిద్ధం చేయలేకపోయామే అన్న సిగ్గూ వుంది.

నిశ్చలమైన సంకల్పంతో ప్రారంభించిన ఈకృషి యేనాటికైనా ఫలించకపోదా అన్న ధీమాతోనే ముందడుగు వేస్తున్నాం. ఆంధ్ర మహిళ మీ ప్రోత్సాహానికి పాత్రురాలని మీకుతోస్తే మంచి మంచి రచనలు పంపండి, ప్రకటనలనిచ్చి ప్రోత్సహించండి. తప్పటడుగులు వేస్తే కోప్పడి మానడకను సరిదిద్దండి. పుట్టిన రోజుపండుగనాడు మిమ్మల్ని ఆంధ్ర మహిళ అర్థించేదిదే.

ANDHRA MAHILA SABHA

NURSING HOME & NURSES' TRAINING CENTRE

Statistics for the month of February, 1960

OUT-PATIENT REGISTER

No. of Surgical cases treated	63
,, ,, Medical ,, ,,	1,041
,, ,, Gyneae ,, ,,	137
,, ,, Ante-natal ,, ,,	326
,, ,, Post-natal ,, ,,	61
,, ,, Dental ,, ,,	8
,, ,, E.E.N.T. ,, ,,	76
Total Number of New Patients	1,712
Total Number of Old Patients	2,278
Grand total	3,990

ADMISSION REGISTER

No. of Normal deliveries	103
,, ,, Abnormal deliveries	9
Forceps - 8	
Brech - 1	
,, ,, Antenatal cases E False Pains	19
,, ,, Antenatal cases E Texeamia	4
,, ,, Gyneac ,,	40
,, ,, Medical ,,	68
,, ,, Babies admitted as Lodgers	112
Grand total	355

No. of Operations done - Sterilisation 1

Sd.) Dr. K. R. AMBUJA,
R. M. O

(Sd.) Dr. M. PAVANA BAI,
Medical Superintendent.

(Sd.) Smt. V. LAKSHMI PARVATHI
Secretary.

బాపూదీవెనలతో మా ఉద్యమాన్ని ప్రారంభించాం. కాని ఆనాడు అనుకో లేదు, సేవాపథం రాజబాటకాదని. స్కూలుకుపోని పెద్దలకు ఒక పాఠశాలను నిర్మిద్దా మనేందే మా సంకల్పం ఆనాడు. ఆ సంకల్పము నెరవేరగానే, మరొక కార్యక్రమానికి దారితీసింది. మా అభిలాష స్త్రీల కొరకు పారిశ్రామిక శిశుశాలయము, పాపల కొరకు శిశువిహార్, — రోగగ్రస్తుల కొరకు 'నర్సింగుహోమ్, గాంధీజీ ఆశీర్వాదములతో అడుగుపెట్టిన ఈ దారికి గమ్యస్థానం. ఏముందీ? సేవా కార్యక్రమానికి ఒక పరిమితి, సంతృప్తి అనేది ఉందా?

నిరుటి జూలైలో అనుకున్నాం మద్రాసులో ఇంక చేయగలిగింది లేదేమోనని. హైదరాబాదులో కూడ ఆంధ్ర మహిళా సభ స్థాపించి స్త్రీ సంక్షేమ కార్యక్రమాన్ని ప్రారంభించాం. అక్కడ నెలకొల్పిన రీజియనల్ హాండీక్రాఫ్ట్స్ ఇన్‌స్టిట్యూట్ విజయవంతంగా నడుస్తోంది. కాని తృప్తి ఏదీ? ఒక మహోత్తరమయిన కార్యక్రమాన్ని తిరిగి మద్రాసులోనే ప్రారంభించాం వికలాంగులైన పిల్లలకు సంరక్షణ. విద్యప్రసాధించే ఆర్థోపెడిక్ సెంటర్‌ను ప్రారంభించాం. ఆంధ్ర మహిళ సంకల్పించిన ఏ కార్యక్రమానికి లోటురాదు- ప్రజలతోడ్పాటు మాకు అండగా వున్నన్నాళ్ళూ, మాలో సేవాభిలాష ప్రజ్వలించినన్నాళ్లూను.

19 జనవరి 1960

దుర్గాబాయి దేశ్‌ముఖ్



ఆంధ్ర మహిళాసభ భవనాలకు గాంధీజీ శంకుస్థాపన చేసిన శుభదినం, 1944 వ సంవత్సరం జనవరి 31వ తేది.

లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావనం



అనాడు—1937 వ నాటి మాట ఇది- ఆంధ్ర మహిళాసభ పిల్లలకు ఆటపాటలు నేర్పె ఒక క్లబ్ మాత్రమే.

పిల్లలతోపాటు తల్లులు కూడా ఈ సభకు వచ్చేవారు. ఆ అద్దెయింటిలోనె ఒకగదిలో హిందీ, మరొకగదిలో మెట్రిక్యులేషన్ క్లాసు, అరుగుమీద కుట్టుక్లాసు ప్రారంభించాం. తల్లుల సౌకర్యానికి ఆనాటి క్లాసులే ఈనాటి మహిళా విద్యాలయం.

ఆనాటి బృందావన గోపికలే నేటి సభ యొక్క వ్యవస్థాపకురాండ్రు



31 జనవరి 1944
సభా భవనములకు గాంధీజీ శంకుస్థాపన చేశారు.
2 సెప్టెంబరు 1945
కమలాదేవి చట్టోపాధ్యాయచే


17 ఆగస్టు 1946
గృహ ప్రవేశ మహోత్సవము సుచేతా
కృపాలనీ ఆధ్వర్యమున జరిగింది.











స్వచ్ఛంధ సంస్థలకు ధన సహాయం కావలసిందే. కాని, అంతకన్నా విలువైనది అంగబలం — శ్రద్ధాసక్తులు అలవరచుకున్న కార్యకర్తలు. జాతీయ వికాసానికి కృషి చేయగల సంఘ సేవికలను తర్ఫీదు చేయడమే మా లక్ష్యం.

1937 నుండి నేటివరకు సుమారు నాలుగువేల మంది స్త్రీలకు మహిళా విద్యాలయంలో విద్యా సౌకర్యాలు లభించాయి. ఇ.యస్.యల్.సి. బనారస్ మెట్రిక్, ఆంధ్రా మెట్రిక్, హిందీ క్లాసులలోను. కుట్టుపని, ఎంబ్రాయిడరీ, అచ్చుపని, బైండింగు, నూలు తీయడం, బట్టలు నేయడం, రంగులు వేయడం పరిశ్రమలలోను స్త్రీలకు శిక్షణ యీయబడుతోంది.




: పారిశ్రామిక శాఖ విద్యార్థినులు :
అచ్చుపనిలోను, అంబర్ చర్కా పైనూలు తీసి నేయడంలోను, కుట్టుపని, ఎంబ్రాయిడరీలోను తర్ఫీదు


31 జనవరి 1944.

లజ్ చర్చిరోడ్‌లో నున్న ఆంధ్ర మహిళా సభలో పారిశ్రామిక విద్యాలయము శ్రీ ఖర్సుక్ బాబాగారిచే శంకుస్థాపన.

23 డిశంబరు 1953


కచ్చేరిరోడ్‌లో క్రొత్త భవనము శ్రీ సి. ఎమ్. త్రివేది గారిచే ప్రారంభోత్సవము.





ఆంధ్ర మహిళాసభ పారిశ్రామిక విద్యాలయము

జయపురం మహారాజు విక్రమదేవవర్మగారిచ్చిన విరాళంతో కాగితపు పరిశ్రమ, చాపలల్లుట 1940 లో మొదలు పెట్టాము. రాణీ రాజ్యలక్ష్మి మురళీ కృష్ణారావుగారి విరాళంతో యీ పారిశ్రామిక శాఖ వృద్ధిపొంది కచేరీరోడ్‌లో స్వగృహం నిర్మించుకుని పెక్కుమంది స్త్రీలకు గృహ పరిశ్రమలలోను, చేతి



వనితా బాలవిహార్‌లో బాలల పౌరవందనం

వని తా బా ల వి హా ర్

14 అక్టోబరు 1957
శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ గారిచే ప్రారంభోత్సవం

10 సెప్టెంబరు 1959
విహార్‌లో నిర్మించిన పెవిలియన్‌కు శ్రీమతి సరోజినీ వరదప్పన్ గారిచే ప్రారంభోత్సవం.

11 అక్టోబరు 1959
శ్రీ వి. హనుమంతరావుగారిచే బాలలకు ఎలిమెంటరీ స్కూలు ప్రారంభోత్సవం



బాలల నాట్య ప్రదర్శనం

28 డిసెంబరు 1955న
భోగరాజు పట్టాభి
సీతారామయ్యగారిచే
శంకుస్థాపన

6 జూలై 1956
శ్రీమతి ఉమయాల్ రామనాథన్ గారిచే ప్రారంభోత్సవం.




నాగేశ్వర శిశువిహార్

-దేశోద్ధారకుని స్మారక చిహ్నం-

మిల్లులలోను, ఫ్యాక్టరీలలోను పనిచేసే స్త్రీలకున్న కొన్ని సదుపాయాలు ఆఫీసులలో టైపిస్టులుగాను గుమాస్తాలుగాను వుద్యోగం చేస్తున్న స్త్రీలకు లేవు. వారు పని చేస్తోన్న సమయంలో వారి పిల్లలను కనిపెట్టుకుని వుండి ఆటపాటలు నేర్పే నర్సరీలు ఎంతో అవసరం. మధ్య తరగతి స్త్రీలకు యీసదుపాయం సమకూర్చడానికే నాగేశ్వర శిశువిహార్ యేర్పడింది. పనికి పోయేముందు శిశువిహార్‌లో పిల్లలను విడిచి యింటికి తిరిగి పోయేటప్పుడు నాన్నో అమ్మో వారిని తీసుకు వెళ్ళవచ్చు.

మాంటిసోరీ విధానంలో. శిక్షణ పొందిన ఒక వుపాధ్యాయిని, ఒక ఆయా వారిని కనిపెట్టుకుని వుంటారు. ఆటా పాటలు నేర్చుకుంటూ, శిశువిహార్ తోటలో తిరుగుతూ కులాసాగా కాలక్షేపం చేస్తారు పిల్లలు. మూడూ ఆరూ యేళ్ల మధ్య వయస్సు పిల్లలు 35 మంది దాకా శిశువిహార్‌లో యీ సంవత్సరం చేరారు.



- మా నర్సింగుహోమ్‌లో పేద లకు వైద్యంవుచితం; అంతే గాకు, నెలకు రు. 50 ల రాబడి లోబడినవారికి వార్డు లలో భోజనం (డయట్) వుచితం.




- మెటర్నిటీ వార్డులో -

సంవత్సరము	ఇన్‌పేషంట్ల సంఖ్య
1952	....
1953	73
1954	1, 023
1955	2, 246
1955	3, 464
1957	4, 793
1958	5, 485
1959	5, 716

మా నర్సింగ్‌హోమ్‌లో యింతవరకూ 131 మంది స్త్రీలు ఆగ్జిలరీ మిడ్‌వైఫ్- నర్సులుగా శిక్షణ పొంది కమ్యూనిటీ డెవెలప్‌మెంటు బ్లాకులలోను. వెల్ఫేరు యెక్స్టన్షన్ ప్రాజెక్టులలోను పనిచేస్తున్నారు. యీ సంవత్సరం 59 మంది తర్ఫీదు పొందుతున్నారు.

నర్స్ - మిడ్‌వైఫ్ శిక్షణ రెండు సంవత్సరాలు. ఈకాలంలోనే జనరల్‌హాస్పిటల్‌లో కొన్ని నెలలపాటు ప్రత్యేకశిక్షణ, పల్లెలలోను, గూడెములలోను డామిసిలరీట్రెయినింగు యిస్తున్నాము.



7 జనవరి 1950
రాజకుమారి అమృతకౌర్ చే
శంకుస్థాపన

17 ఆగస్టు 1952
చింతామణ్ ద్వారకనాథ్ దేశ్‌ముఖ్ చే
ప్రారంభోత్సవం

1949 లో జగజీవనరామ్‌గారి ఆధ్వర్యమున ప్రారంభించిన శిశు సంరక్షణాలయం యీనాడు నర్సింగుహోమ్‌గా రూపొందింది. సహృదయుల సహకారంతో మెటర్నిటీ, జనరల్, చిల్డ్రెన్సు వార్డులను, ఆపరేషన్ థియేటరు, సర్జికల్ వార్డును, ఫేమిలీ వెల్ఫేరు వర్కర్స్ యిన్స్టిట్యూట్‌ను, ఆర్థోపెడిక్ సెంటరును నిర్మించుకో గలిగాము.




ఈశ్వరి ప్రసాద్ దత్తాత్రేయ
ఈ బాలయోగి దివ్యస్మృతి చిహ్నమే ఆంధ్ర
మహిళా సభ నిర్మించిన ఆర్థోపెడిక్ సెంటర్.

అదృష్టహీనులైన బాలలకు ఆశాజ్యోతి—
-సంరక్షణ, విద్య ప్రసాదించే సేవా కేంద్రం-




ఈశ్వరి ప్రసాద్ తలి తండ్రులు ఆర్థోపెడిక్ సెంటర్‌కు శంకుస్థాపన చేసిన
గవర్నర్ మేథ దంపతులు, మహిళా సభ వ్యవస్థాపకురాలు దుర్గాబాయి దేశ్‌ముఖ్



ఈశ్వరీప్రసాద్ దత్తాత్రేయ ఆర్థోపేడిక్ సెంటర్
ఆంధ్ర మహిళా సభ నర్సింగ్ హోమ్


26 జులై 1958	19 జాన్యువరి 1960
శ్రీ బిష్ణురామ్ మేధీగారిచే	శ్రీమతీ ఇందిరాగాంధీగారిచే
శంకుస్థాపన	ప్రారంభోత్సవము.



21 జనవరి 1954
శ్రీ శ్రీ ప్రకాశచే
శంకుస్థాపన


22 జనవరి 1955
రాజకుమారి అమృత్
కౌర్ చే ప్రారంభో
త్సవం.

చిల్డ్రెన్సు వార్డు




కుటుంబ నియంత్రణ శివ పొవల కోసమే ముఖ్యంగా. కుచేల సంతానాన్ని పెంచి పెద్దచేసే స్థోమతవారికి లేదు. కుటుంబాన్ని పరిమితంగా వుంచుకుని సుఖ జీవనం గడపడానికి సలహాల నిచ్చేందుకు, శాస్త్ర సమ్మతమైన ఔషధాలు కావలసిన వారికిచ్చేందుకు ఫామిలీప్లానింగు క్లినిక్ ప్రారంభించాము. 7 అక్టోబరు 1957 లో ఆరోగ్య శాఖా మంత్రి మాణికవేలు నాయకారుగారి అధ్యక్షతను, ఈ రెండు సంవత్సరాలలోను మా క్లినిక్‌కు 12,286 మంది వచ్చారు, 8,850 మందికి సలహా యిచ్చాము, ప్రస్తుతం 364 మంది సలహాను పాటిస్తున్నారు.


క్లినిక్కులు ప్రారంభిస్తే చాలవు. వాటిని నిర్వహించేందుకు, స్త్రీల ఆరోగ్యమును పరిశీలిస్తూ వారికి తగు రీతిని సలహాల నివ్వడానికి ఫేమిలీప్లానింగు వర్కర్సు కావాలి. దానికోసమే ఒక రీజియనల్ యిన్స్టిట్యూట్‌ను ప్రారంభించి, ఆంధ్రా, మద్రాసు, కేరళ, మైసూరు రాష్ట్రముల నుండి వచ్చిన 50 మంది స్త్రీలకు


ఫామిలీప్లానింగు ఇన్స్టిట్యూట్
విద్యార్థినులు :
క్లాసులో విద్యాభ్యాసం, పల్లెలలో శోధన.



[illegible]



ఆపరేషన్ థియేటర్, సర్జికల్ బ్లాక్

-ఆంధ్ర మహిళాసభకు మద్రాసు ప్రభుత్వకానుక-


15 అక్టోబరు 1957

సి. సుబ్రహ్మణ్యంగారిచే శంకుస్థాపన

28 జూలై 1959

యస్. రాధాకృష్ణన్ గారిచే ప్రారంభోత్సవం.


కార్డుబోర్డు, బుక్ బైండింగ్



ఆంధ్ర మహిళాసభ

నర్సెస్ హాస్టల్ సుమారు 60 మంది నర్సులకు, 50 మంది ఫామిలీ ప్లానింగు ట్రైనీలకు ఈ హాస్టల్లో వసతి కలదు.

సంవత్సరం	చికిత్సపొందిన పేషంట్ల సంఖ్య
1952	2,815
1953	8,124
1954	17,848
1955	35,715
1956	38,272
1957	50,734
1958	51,765
1959	57,310



నర్సింగ్ హోంకు అనుబంధముగా ఏర్పాటైన, ఈ ఔట్ పేషంట్ డిపార్టుమెంటులో సంవత్సరానికి 50,000 మంది ఉచిత వైద్య సౌకర్యము పొందుచున్నారు. 4 జూలై 1956 నాడు దీన్ని మద్రాసు ప్రభుత్వమంత్రి సి. సుబ్రహ్మణ్యంగారు ప్రారంభోత్సవం చేశారు.



హైదరాబాద్‌లో ఆంధ్రమహిళాసభ నిర్వహిస్తోన్న చేతిపనుల శిక్షణాలయానికి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ 19 జూలై 1958 నాడు ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్ర మహిళాసభ హైదరాబాద్
కార్య నిర్వాహక సభ్యులు.


శ్రీమతి కె. మాణిక్యాంబ
ఎ. చెన్నఘంటమ్మ
శ్యామలాదేవి
సభ్యులు.
కె. సుగుణమణి
లీలా గౌరిబాజీ.

సంయుక్తకార్యదర్శినులు


మద్రాసులోని ఆంధ్ర మహిళాసభ, ఆంధ్ర రాజధాని నగరం హైదరాబాద్‌లో కూడా స్త్రీ సంక్షేమ కార్యక్రమం ప్రారంభించింది. ఆల్ ఇండియా హేండీక్రాఫ్ట్సు బోర్డువారి సహాయముతో మా హైదరాబాద్ శాఖ దక్షిణ ప్రాంతీయ హేండీక్రాఫ్ట్సు శిక్షణాలయమును ప్రారంభించ గలిగింది. మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళ, పాండిచేరి, రాష్ట్రములనుండి వచ్చిన 50 మంది విద్యార్థినులు బొమ్మలు చేయుట, తోలు వస్తువులపై చిత్రరచన, పుస్తకాల బైండింగు, బట్టలఅద్దకము, పేము పని, మొదలగు పరిశ్రమలలో తర్ఫీదు పొందుచున్నారు. 1958 — 59 లో శిక్షణ పొందిన విద్యార్థినులు ఇప్పుడు వెల్‌ఫేర్ ఎక్స్‌టెన్‌షన్ ప్రాజెక్టులలోను, కమ్యూనిటి డెవలప్‌మెంటు బ్లాకులలోను, ఉపాధ్యాయినులుగా పని చేయుచున్నారు. ఈ సంవత్సరము శిక్షణాలయంలో తర్ఫీదు పొందుచున్న విద్యార్థినుల సంఖ్య.

కార్డుబోర్డు, బుక్ బైండింగ్	9
పేముపని	10
తోలుపని	10
అద్దకము	10
బొమ్మలుచేయుట	11
మొత్తం	50

చేతిపనుల శిక్షణ కేంద్రం నడపటమే కాకుండ మా హైదరాబాద్ బ్రాంచి, వయోజన విద్యాలయం హాస్టలుకూడా నిర్వహిస్తోంది. మద్రాసు సంస్థవలెనే, హైదరాబాదుసభ కూడా సంక్షేమ కార్య క్రమంలో పురోగమిస్తోంది.




బొమ్మలు చేయుట





పేము పని





వాసవదత్త
ఉపగుప్తుడు

అతిలోక సుందరి వాసవదత్త సర్వసంగ పరిత్యాగి ఉపగుప్తు అనుగ్రహించి బౌద్ధమతము ఇప్పి చిన మధురగాధ.

శ్రీ చింతామణ్ దేశ్ము గారి మరాఠీ రచనకు శ్రీ ర కాంతరావుగారి ఆంధ్రానువా

ఆంధ్ర మహిళా సభ విద్యార్థినులు ప్రదర్శించిన నృత్య నాటికలో

వాసవదత్త :	ఉపగుప్తుడు .
గజలక్ష్మి.	లక్ష్మిపున్నమ్మ

సన్యాసి ఉపగుప్తుడు - ఒకనాడు
ప్రథిత మధురాపురీ ప్రాకారపార్శ్వాన
పవళించినాడు నిర్లిప్తుడు—— నగరాన
మారుతాహతి దీపతోరణము లారినవి,
తలుపుగడెవడె గేహములు నిదురకూరినవి.
పడికిగేయిని శ్రావణాభ్రమందలి చుక్క

ఇంతలోనచటతోచె నెవ్వదో
మరుగువడినది కారుమబ్బులో నక్ష[illegible]డు——
చెంతనే చరణనూపురార్భటి——
లేచెసగము సన్యాసి చకితుడై
త్రోసి కునుకుకుప్పసపు నిప్పటి,
ప్రకాశించినది కుమారమ్యనే
[illegible]త్రకోణముల దీపికాంతి [illegible]——

అభిసరించునదె నగర నర్తకి వ
యోవిలాస భాసిత మదమత్త !
తనువుపైని నీలిమేలి పొరతో
ఝుణఝుణ మను చరణ కింకిణులతో
యోగివరునిపై అడుగు తడబడగ
ఆగిపోయినది వాసవదత్త !—

కరదీపిక నెత్తి కాంచె
క్రమగౌర దేహకాంతి.
స్వచ్ఛ కపోలమున మెరయు
చంద్రశీతల మగు శాంతి,
కరుణావికసిత దృగంత
సౌమ్యహాస ముద్రనింతి !
కనులనామె బిడియమెలుక
కలకంఠమున నిటుపలికె—
"కుమార క్షమింపవో మా
గృహము పావనము సేయవో
ఎటులు యోగ్యమో శయింప
కఠినశిలాతలమునీకు ! "
యోగి జాలిమెలుక పలికె
"ఓ త్రిభువన సుందరీ !
ఇంకా సమయము రాలే
దీడేర్పగ నీ కోర్కె !
రాగలవాడను సమయము
రాగానే నీ దరికి !! "

లేచె హఠాత్తుగ వర్ష మేఘములు
తోచె తటిత్తులు వడివడిగా,
ధరిత్రి ఝుంఝూ మరుత్తులలమెను
తరుణి భయముతో కంపిలగా:
ఆకాశంబున వజ్రనాదఘో
రాట్టహాసములు జడిగొనగా ! - -

వానలు వెలిసిన కొన్నాళ్ళకు పురి
లోన చైత్రసంధ్య మెరసెను
పవన పోతములు పరువులెత్తినవి,
పథతరుశాఖలు చివురులొత్తినవి,
వకుళ మల్లికా జాతులుగములై
నగరవనమ్ములను విరిసెను ! —

మ్రోగె మురళి యెక్కడో దూరముగ
మృదంగ వీణాధ్వనులు మంద్రముగ
సంతత కుసుమోత్సవరతి మధువని
జనము తేలి రానందముగా ? —

నిర్జననగరిని కనుగొని నవ్వగ
నిశ్శబ్దముగా నిండు చందురుడు
సాగునెవడో - జనశూన్య పథమ్ము
చంద్రికారాత్రయాత్ర !
తరుశాఖలను ముఖరింప పికములు
తగుసమయమ్మని మనసున తోపగ
ఇపుడె సాగెనో అభిసరింపగా
ఇదియేనా యతిచెప్పినరాత్రి ! --
పేటను దాటి కోటను దాటి
వెడలుచుండె సన్యాసి,
కడచి కందకము నిలిచెనొక్క యెడ
చుట్టునమరకాంతి సుడివడ !
ఎవతె యీలాలన- చరణపార్శ్వము
ఇటనున్నది స్పృహబాసి !
దారుణ రోగపు పొడలతో తన శ
రీరమంతయును నిండిన దాని,

నఖశిఖాంతమును నల్లని బొగ్గయి
నగరి జనులు వెలివెట్టినదాని,
లావణ్యము కోల్పోయి, కటిక నే
లను కదలక పడియుండిన దాని,....
కని యతి మెల్లగ నామె శిరమ్మును
తన యంకమునకు చేర్చి,
వడలిన పెదవుల తీర్థమిడి మంత్ర
పఠనమున సేద తేర్చి,
తనువునిండ నిజహస్తమ్మున చం
దనలేపమ్మును తీర్చె !!

విరులొక్కుమ్మడి వికసించె,
కోకిల పాటలతిశయించె !
రాత్రిచంద్రికలు రహిమించె
రమణి మేలుకొని భాసించె !

"ఎరిగింపరో తామెవరో
కరుణాన్విత చిత్తా ! " ....

"నే తెలిపిన ఆ సమయము
నేడేసుమి నేడేసుమి :
అందుకె నేనేతెంచితి
ఓ వాసవదత్తా !"

సుభద్రార్జునీయం

రచన : శ్రీ రజనీకాంతరావు

నృత్యనాటిక :

ప్రథమ దృశ్యం - ఉద్యానవనం

(చెలికత్తెల ప్రవేశం)

బృందగానం :- మాధవునకు తోబుట్టువు. మా సుభద్ర
విజయునివలచె
(ఝుంజురిటి) పూచి. నవమధూనయమ్ము వేచు
మాధవీ వల్లిక !!
తలచునో తలపడో కాని, తనదు మేనమామ
సుతను !!
ఏ దేశమునందుగలడో, ఎప్పుడు వచ్చునో
విజయుడు !!

(మరికొందరు చెలులతో సుభద్ర ప్రవేశం)

చెలులు : కన వెసఖి వసంతశోభ ! విన వెసఖి ! ప్రశాంత
పికగీతి !
(కాపి) కన వెసఖి వసంతశోభ !- కూ..కూ .కూ .కూ..
కూహూ కూహూ కూహూ కుహూయనుచును
కొమ్మ కొమ్మ రెమ్మ రెమ్మ చాటున విన వెసఖి
ప్రశాంత పికగీతి !
ఝుంఝుం ఝుంఝుం ఝుంఝుం ఝుంఝు
మ్మనుచును
కుంజము కుంజము కొనలను విరిసేననలను
విన వేసఖి హాయిగ భ్రమరరుతి, కన వెసఖి వసంత
శోభా !

సుభద్రఆశాగీతం :- హృదిలో తీవరించేకోరిక, ఈ
డేరుట కందునో నేడిక !! నా హృదిలో !!
చల్లగాలి. పిల్లలేకొల్లలై ; ఉల్లము రంజిల్లదెసలల్లెగా
మెల్ల మెల్లా పారు సేరువెల్లువై. హరివిల్లుగా
మిన్నంటు రంగవల్లియై !!
ఆకులచాటున మధువనిలో కోకిల పిలిచె కలస్వనిలో



నృత్యనాటికలో
సుభద్రార్జునులు

నాకోరిక కొండంతయాచు పిచునే నా జీవిక సఫ
మయి తీరునే !
నా హృదిలో !

(పల్లవి)

(కృష్ణమందిర ప్రాంగణదృశ్యము-
(కృష్ణుడు- యోగివేషమున నున్న అర్జునుని ఆహ
నిస్తూ ప్రవేశం

శ్రీ కృష్ణుని స్వాగతగీతం : యోగివరా స్వాగతము

(కమాసు) మా గృహాంగణము మాన్యమైనదో, యోగి
వరా స్వాగతము ! !
జగతిలోని పుణ్యతీర్థములగని అగణితమహిమలు
గనవో
కొనవో మా చెలి సేవాంజలులను - కోర్కెలు సఫ
లములనవో ! !
॥యో॥

చెలియా ఈ మునిశేఖరునకు నీ, సేవలొసగు
ముదితనియా
మహా తపస్వుల మనసులు నిండిన, మన కోర్కులు
పండునె గాదె
॥యో॥

ద్వితీయదృశ్యం

(కృష్ణ మందిరాంతర్భాగము - అర్జునుడు మౌని రూప
మున ఉపవిష్టుడై ఉండగా

పూజాద్రవ్యాలతో సుభద్ర ప్రవేశం)

సుభద్ర ఆరాధనగీతం :

తాపసాకార ! సుకుమార ! తరుణోదార !
నీ పదమ్ముల సేవ, నా పుణ్య ఫలమోయి ! !(తా)

(బేహాగ్) చలువ తెమ్మెర వీవనలను పులకింపగా
చందన సుగంధమిదె - సుందరశరీరా ! !- (తా)
మా విరుల తోటలో నాచెలిమి కలలలో
తావులీనిన పూలు నీకు మా కానుకలు ! !-
మృదుల సౌరభములో హృదయమే విప్పారి
మౌనివర, ఇదిగో కర్పూర - నీరాజనము ! !-
వలపు లీడేరగా, వాంఛలు ఫలింపగా
వరములీయగ - వచ్చిన రతీధవుండవో ! !-

(సుభద్ర అర్జునుడికి పుష్పాంజలి సమర్పించి ప్రణమిల్లు
తుంది

(అర్జునుడు పూజలందుకుని ఆమె నభినందిస్తాడు.)

యుగళ గానం :-

అర్జునుడు :- ఆనందించితిమి సుందరీ ! పూజలకానం
దించితిమి సుందరీ !

(నాట) దేశ దేశముల తిరిగితి గానీ, ఈ సౌహార్దము
కానమెందు, మే
మానందించితిమి సుందరీ !

సుభద్ర :- దివ్యజ్ఞానులు యోగివరా ! దయతో నాకిది
తెలుపుదురా ?
దేశ దేశముల తిరిగితిరే - కురు దేశములకు మీ రరి
గితిరా ?

అర్జునుడు :- కురుభూములు పురుభూములు మొదలుగ
ధరనంతయు గా తిరిగితిమి,
పుణ్యతీర్థములపూర్వస్థలములు భువియంతయు
మేమరసితిమి

సుభద్ర :- కురుదేశమ్మున కలినగరమ్మున కుంతీదేవిని
కాంచితిరా?
కుంతీదేవికి ముద్దుల కొమరుడు అర్జునవీరుని
అరసితిరా?

అర్జునుడు :- కురుదేశమ్మున కుంతీదేవికి సుతులు దూర
మై సౌఖ్యములేదు
ప్రతిజ్ఞాపరుడు పార్థుండిప్పుడు తీర్థయాత్రలను
తిరుగుచునుండె
నిను తనమనమునకూరిమిచెలిగా అనునిమేషమును
తలచుచునుండు !

సుభద్ర :- తీర్థయాత్రికుడు పార్థవీరుడే నామనోహరుం
డగుట పొసగునా
దివ్యజ్ఞానులు యోగివరా, దయతో నాకిది తెలుపు
దురా?

అర్జునుడు :- పార్థుడుసఖి నిను బడయుటకై యతివేష
మ్మున నీ, యెదుటనిలిచెనే
రావెసఖి హాయచాలనమున నిను - పయమున
తోడ్కొని పోయెదనే!

రావెసఖి - రా రావెసఖి -
రావెసఖి - రా రావెసఖి -

(నిష్క్రమింతురు)

తృతీయ దృశ్యం

గోవర్ధనోత్సవం - సుభద్రార్జునుల పలాయనానికి
అనుకూలించడానికి గాను శ్రీకృష్ణుడు బలరాముని,
గోప గోపీజనాన్ని తనతో గోవర్ధనోత్సవానికి తీసుకు
పోయి వారిని ఆ ఉత్సవ సంరంభంలో పరవశులనుగా
చేస్తాడు.

బృందగీతం :- గోవర్ధనా ! ఓ గోవర్ధనా !
వాన జల్లులుకురిసి ప్రేపల్లెలు ముంపవా

పంటలు పండింపవా మాగాదులు నింపవా
గోవర్ధనా ! ఓ గోవర్ధనా !
ఈ వెన్న మీగడలు, మేమిచ్చు కానుకలు
గైకొని తరుగని సిరి సంపదలీయవ దేవ !
గోవర్ధనా ! ఓ గోవర్ధనా !

యాదవుడు :- యాదవ నాయకులారా;
మీకిదె హెచ్చరిక;
మాధవ బలరాములార ! చాలు నుపేక్షవమిక !
కుంతీసుతకురుహోతకుడు కుహనాయతి వేషముతో
యాదవులను మోసపుచ్చి మాధవు చెల్లెలి హరించె!

బృందం : ఎదుర్కొనుండర్జునుని ! మార్కొనుడు
కౌరవుని !

బలరాముడు :- తెండి నాధనుర్బాణాలె, తెండి
నాదు హలాయుధం
ముగ్ధ సుభద్రను విడిపింతు, బ్రుచ్చగుపార్థుని
వధింతు !

బృందం :- ఎదుర్కొనుండర్జునుని ! విడిపింపుడు
యాదవిని !

బల :- ఒరే బంధువిద్రోహీ ! నిలు, నాపాదముల
త్రాహి
త్రాహి పాహి పాహి యనుచు పడరా పార్థ !
అపార్థా !

అర్జును :- భీరములెందుకు బావా ! సారయున్న
జగమెందుకు?
పోయి త్రాగి మైమరవక !
చెల్లెలి విడిపించుటో ! నాచేతి బాణముల పడుటో
యెందుకులే యెందుకు !

బల :- హలాయుధమ్మెత్తితి ! నీతల సహస్రభిన్న
ములుగ
మొత్తుసునిక చత్తువులే ! ఎత్తినగాండివముదింపు !

శ్రీకృష్ణుడు :- ఇంత పంతమేల సోదరా ! నీ కింత
పంతమేల సోదరా ! మన
కుంతి యత్త కొమరుడు పార్థునితో ఇంత
పంతమేల సోదరా ! !-
చెలియలు వానినే వలచెనుగా ! జగతిని వీరుడై
వెలసెనుగా ! ! నీ॥
బావమరది కలకానుకలో బహుమానములో
బాణములో?

కళ్యాణి : చెలియలి చేతిని, చేత నేర్పవో
చందనాదులను సత్కరింపవో॥ఇంత॥

(శ్రీకృష్ణుని సాంత్వనవాక్యాలతో బలరాముని క్రోధాగ్ని ఉపశమిస్తుంది శ్రీకృష్ణుని అనుమతితో సుభద్ర అర్జునుని కంఠమును పుష్పమాలాలంకృతం చేస్తుంది. బలభద్రుని అంగీకారంతో అర్జునుడు సుభద్ర కంఠాన్ని పుష్పమాలతో అలంకరిస్తాడు.)


చెలికత్తెల మంగళ గానం :-

పాడరే చెలులారా ! పరిణయమంగళగీతి
హాయిగా !

పరిణయ మంగళ గీతి ! !-
మాధవు చెలియలు మన సుభద్రనే
పరిణయమాడెను పార్థ వీరుడే ! ! పాడరే ! !
దవ్వు దవ్వులను తావుల పూవులు
చల్లరే - వెదజల్లరే ! !

చందన రసమో వసంతరజమో
చిమ్మరే - విర జిమ్మరే ! ! —పాడరే ! !
నవ వధువును సాధించిన విజయున
కీయరే జయ హారతి !
కోరిక తీరిన పెండ్లికొమార్తెకు
ఈయరే శుభ హారతి ! ! పాడరే !






కృష్ణరాజసాగర్

మైసూరు ప్రకృతి సౌందర్యానికి పెట్టినది పేరు. "కృష్ణరాజసాగర్" అటువంటి ప్రకృతి ఒడిలో రూపందిద్దుకుంది. సర్. విశ్వేశ్వరయ్యగారి ధీమంతుతనానికి నిదర్శన మిది.

కావేరీపుణ్యానదీజలాలు సముద్రంపాలుకాకుండా రమణీయ పర్వతప్రదేశంలో సాగరం నిర్మించి మైసూరురాష్ట్రాన్ని సస్యశ్యామలంచేసిన పుణ్యం ఆయనకు దక్కింది.

సాగరతీరాన్ని జలాశయాలతో చిమ్మనగ్రోవులతో సౌరభభరిత లతాపుష్పనికుంజాలతో చంద్రకాంతవేదికలతో శోభాయమానమైన విద్యుద్దీపకాంతులతో సుందరోద్యానవనాన్ని నిర్మించుటచే పరిసర ప్రకృతిశోభకు వన్నె దిద్దబడింది. ఏనాటిదో బృందావనం! ఈ నాడు ఇక్కడ ప్రత్యక్షంగా వెలసింది.

దేశ్ ముఖ్ ప్రభృతులు ఆప్రాంతంసందర్శించినప్పుడు అక్కడిప్రకృతి వారిహృదయాల్లను స్పందింప చేసింది. ఆ స్పందననే రసహృదయులైన చింతామణ్ దేశ్ ముఖ్ గారు గేయరూపంలో పొందుపరచారు.



కృష్ణరాజసాగరము - బృందావనము

మరాటీ మాతృక : చింతామణి దేశ్‌ముఖ్

ఆంధ్రానువాదం : రజనీకాంతరావు

హేమావతీ లక్ష్మణ తీర్థాసఖు
లిరువురు తోడయి కావేరీ
శ్రీరంగేశుని సేవకుతరలెను
చెలగి యురకకడ తన వారి !

తూలు నేటి వడి జలకణమ్ములో
రాలు రాళ్ళపై ముత్యాలో
తరగ వంపులో తళుకు లొలుకు నవి
తరుణ కంఠముల పచ్చల్లో !

ఉర ముప్పొంగే ఉద్వేగముతో
పరవడి తొక్కే వరదలవే,
ధరాతలమ్మొక జలాద్రి కాగా
సురిగిన బంగరుపంట లవే !

చిందర వందర చూసి పరిహసిం
చింది యిటుల సఖి కాళింది :
చిందులేలనే కావేరీ, గో
విందుడేలు నాదరియందె !

కట్టు బాటు కావలెనే చెలి నీ
కల్లోలమ్ముల నడలందు,
హద్దుమీరి నర్తించి నంతనే
అందుదువో కృష్ణుని పొందు !

బంధనమీయవొ కృష్ణరాజ యని
బాలయపుడు ప్రార్థించినది,
మహిష పురీశున వరమున విశ్వే
శ్వరుని తాళము లభించినది !


ఇరువ దేడులకు వరము ఫలింపగ
ఎసగె వినయ బంధన నియతి.
ఎదలో వెలసెను కడలినెమ్మది
పదముల నర్తకి లయసుగతి !

రంగేశుని ప్రార్థించె తనతటిని
రాధా సతితో నిలువు మని-
అంగరంగ వైభోగమధుర బృం
దావన మట నిర్మింతు నని !

దయచేసెను ప్రభుడాహరి పదతలి
థయి థయి ఆడెను కావేరీ
నిరుప మోపవన తీరభూమి సుం
దర విద్యుచ్చంచల వారి !


స్టాంపులు జాగ్రత్తగా అతికి

మీ ఉత్తరాలు శీఘ్రంగా చేరేట్లు చూడండి




*సరిగ్గా తగిన విలువగల స్టాంపులు అతకండి

తక్కువ విలువగల స్టాంపులుగాని, అసలు స్టాంపులు లేకుండాగాని పోస్టుచేయబడిన ఉత్తరాలను, రుసుము లెక్కచూడడానికి ప్రక్క నుంచడంవలన అవతలివారికి ఆలస్యంగా చేరుతాయి.




*చిరునామావైపున కుడిప్రక్క పైమూలగా స్టాంపులు అతకండి

ఇందువలన సార్టింగు శీఘ్రంగా జరుగుతుంది; యంత్ర సహాయంతో త్వరితంగా స్టాంపులపై పోస్టాఫీసు ముద్రలు వేయడానికి వీలవుతుంది.



*కావలసిన విలువకు సాధ్యమైనన్ని తక్కువ స్టాంపులు వాడండి

ఇందువలన చిరునామా స్పష్టంగా వ్రాయడానికి తగినచోటు ఉంటుంది; పోస్టాఫీసు ముద్రలు త్వరితంగా వేయ వీలవుతుంది.



*స్టాంపులు ఊడిపోయేలాగు అతకకండి

అతికిన స్టాంపులు ఊడిపోయినట్టయితే, మీ ఉత్తరాలను స్టాంపులు లేనివిగానో, తక్కువైనట్టుగానో పరిగణిస్తారు. అందువలన మీ ఉత్తరాలు ఆలస్యంగా చేరుతాయి.

మీ సౌకర్యంకోసం

మాతో సహకరించండి


తంతి, తపాలా శాఖ

తక్కువగా, తప్పుగా స్టాంపులు అతికినట్లయితే, మీ ఉత్తరాలు చేరడం ఆలస్యం కావడమేకాక, పోస్టాఫీసు వారికి అనవసరమైన అదనపు పని తగులుతుంది.

స్టాంపులు

జాగ్రత్తగా అతకండి

DA 59/356 TE



నమ్మిన బంటు

చిత్రనిర్మాత- శ్రీ యార్లగడ్డ వెంకన్నచౌదరిగారు: దర్శకులు- ఆదుర్తి సుబ్బారావుగారు। రచన- ముంకర సత్యనారాయణగారు.

నమ్మిన బంటు శంభూఫిలిమ్సువారి తొలిచిత్రము. నిర్మాత, దర్శకులు, కథకులు, చిత్రంలో, ఉన్నత ఆదర్శములను ప్రజానీకమునకు అవగాహనమగు రీతిగా బహు ప్రజ్ఞతో జూపించి యున్నారు. కథావస్తువు సాంఘికము. ప్రతి జీవికి లోకంలో గాలి, నీరు, భూమి అనుభవించుటకు హక్కు, అధికారం గలదనిచూపించుట చిత్రముయొక్క లక్ష్యము. కథ ప్రపంచంలో సత్య, అసత్యములకు; న్యాయ, అన్యాయములకు ధర్మ అధర్మములకు యెల్లప్పుడూ సాగుచుండే పోరాటమును చిత్రిస్తూ దైవ బలము వలన, మానవసుహృద్భావమువలన ధర్మవిజయము, సత్యనిరూపణము యెలాసాధ్యమో సోదాహరణంగా ప్రేక్షకలోకానికిఅంద జేస్తుంది. నిజాయితీ విలువను, సమిష్టిబలమును, వుమ్మడి వ్యవసాయమును బోధిస్తుంది.

చిత్రంలో నట, నటీవర్గము బహుశ్లాఘ్యముగ తమ పాత్రల నిర్వహించియున్నారు. కథలో మాటలు సుమధురములు. పాటలు శ్రవణానందముగూర్చుచున్నవి. నృత్యములు, ఆటలు ఆహ్లాదజనకములుగ నున్నవి. కొన్ని దృశ్యముల కళా విశిష్టత, మరికొన్నిటి ఛాయాచిత్ర గ్రహణము మనోజ్ఞములు. మనోహరములు. దర్శకుల వైవిధ్య నైపుణ్యమునకు, గొప్పయనుభవమునకు చిత్రమంతయు తార్కాణమే.

కథలో ప్రసాద్ (నాగేశ్వరరావు) తన యజమాని షావుకారు భుజంగరావు (గుమ్మడి)కు నమ్మినబంటు. యజమాని యెంతటిదుర్మార్గుడైననూ, యతని యనుచరులెంత చెడ్డవారైనను, తాను మాత్రం నీతిమార్గముతప్పక, కష్టపడి తనబాధ్యతల నిర్వర్తిస్తాడు. భుజంగరావు దుష్ప్రవర్తనము మితిమీరిపోగా. జంకుకొంకు లేకుండా యతనితో ఘర్షణకు సిద్ధమౌతాడు ప్రసాద్. యజమానికి బంటుకు ప్రపంచదృష్టిలోహస్తిమశకాంతరభేదమున్నది. భౌతికంగా యేనుగు దోమను క్షణంలో హతమార్చగలదు. అదిరాక్షస బలప్రాబల్యము! కాని దైవబలముసాయమున్న పక్షాన దోమ మత్తగజాన్ని అమాంతంగాఅరక్షణంలో అంతంచేయగలదు. ఎద్దులపందెముల సందర్భంలో యజమానికుమార్తె సరళ(గిరిజ)సలహాను ధిక్కరిస్తాడుప్రసాద్. నమ్మినబంటు కాబట్టి యజమాని గెల్చిన చంద్రయ్య (రంగారావు)యెద్దుకు విషంపెట్టమంటే ప్రసాద్ నిరాకరించి. అంతటితో నౌకరీ నుండి విరమిస్తాడు! సానుభూతితో పేదరైతు చంద్రయ్య పక్షంచేరుతాడు. కరెన్సీ నోట్లకట్టలు యెన్నో సరళతనకు యిచ్చినప్పటికీ, లెక్కపెట్టి తనకురావలసిన జీతపుసైకం మాత్రంతీసికొని తక్కినసొమ్ము వాపసుచేస్తాడు ప్రసాద్ చంద్రయ్యను, అతని కుమార్తె లక్ష్మి (సావిత్రి)ని యెన్నో విధాల కనుపెట్టి, రక్షిస్తూవుంటాడు ప్రసాద్. చిత్రం ఆరంభంలో కొబ్బరినీటితో చంద్రయ్యను మూర్ఛనుండి తేర్చు ఘట్టంలోనే ప్రసాద్, లక్ష్మి యొకరినొకరు ప్రేమ దృక్కులతో ఆకర్షిస్తారు. తన్నుగూర్చిఅపోహలుపడ్డ లక్ష్మికిన కూడనిజంనెమ్మదిమీద, కార్యసాగతినల్ల. సేవాదీక్ష వల నిరూపిస్తాడు ప్రసాద్. ప్రసాద్ శీలం గొప్పగ పోషింపబడినది చిత్రంలో.

కథలో భుజంగరావు నామము ఆపాత్రకు యెంతగానో తగియున్నది. పడగా...విషకుంభమైనయితని నిలువు నిలువంతా విషమే. అది తెలిసియే గాబోలు ప్రసాద్‌ను యెద్దుల పందెములో యోటమికి నిందిస్తూ, అతని నిజాయితీని చెప్పుతూ "నిలువునిలువెల్లావిషమే" అంటాడు. భుజంగరావు దుర్మంత్రములకు హద్దులేదు [illegible]ప్రసాద్ తప్ప తక్కిన అతని అనుచరులందరూ పాప [illegible]ములనెట్టి కార్యమైనజేయసంసిద్ధులే. "చెరుపకుగా [illegible]"

అన్నట్లు భుజంగరావు చంద్రయ్యను. లక్ష్మిని పడరాని యిక్కట్ల పాలుజేసి చంద్రయ్యను హత్యజేస్తాడు! ప్రసాద్ వెంటబడగానే తనప్రాణరక్షణకై పరువులెత్తుతాడు. కట్టకడపటకు నిలువెత్తు ఊబిలో దిగపడినపుడు అతనిలో పశ్చాత్తాపము కలుగుతుంది! వెంటనే ప్రసాద్ రక్షించుటకు ప్రయత్నిస్తాడు. ఈ సంఘటనలోనే యున్నది నిర్మాతల యుదాత్త ఆశయం. శరణాగతరక్షణ భారతీయ సభ్యతా విశిష్టలక్షణముగదా!

చిత్రంవినోదాన్ని కూరుస్తూ, విజ్ఞానాన్ని, నీతిని ప్రేక్షకులకు చూపుచున్నది. భుజంగరావు మేనల్లుడు దేవయ్య (రేలంగి) పాత్రలో పట్నవాసములలో అధునాతననాగరికత మూర్తీభవించినది: పారతంత్ర్యములో పాశ్చాత్యులు మనకు వదలివెళ్లిన మాటలు, పాటలు, భావాలకు దేవయ్య తార్కాణమే. హాస్యరసం పుట్టిపడుతూ బహుచక్కగా దేవయ్య పాత్రపోషింపబడినది. భుజంగరావు, గుమాస్తా వెంకయ్య (సత్యం) ఒక సందర్భంలో ఒకరి ప్రాణాన్కి, తన ప్రాణాన్ని కాకుండా తన యజమానిప్రాణం అడ్డువేస్తాననడంలోనే వున్నది స్వారస్యం! అంటే యజమాని తన ప్రాణం కొరకు తనుయేమిత్యాగం చేయడానికీ సంసిద్ధుడుగాడు తన ప్రాణ రక్షణ తనకు ముఖ్యము.

ఫిలింలో పల్లెటూళ్ళ పశుసంపదను బహుచక్కగా చిత్రించారు నిర్మాతలు. ప్రకృతి యారాధన, నాగపూజ అనాదిగ మనదేశమందుగలవు, నాగుబాముని జూడగనే భయభ్రాంతుడైనాడు దేవయ్య. భక్తివినయ సంభ్రమములు ముప్పిరిగొన ప్రార్థిస్తాడు రైతు చంద్రయ్య. ఆనందంతో ప్రణమిల్లుతుంది లక్ష్మి. అంతర్నాటకంలో నాగనృత్యాలు చూస్తూ చకితులౌతారు పల్లె ప్రజలు. నాగుపాముచేత తిలకము దిద్దిస్తారు; భర్త ప్రాణములను ప్రసాదింపచేస్తారు దర్శకులు.

హైందవమతంలో ప్రతిజంతువుకూ ఒక విశిష్టతకలదు. వృషభము శివునివాహనం. కథలో రామలక్ష్మణుల పేర్లతో చంద్రయ్య లక్ష్మి యెంత అల్లారు ముద్దుగ, తమ పంచ ప్రాణాలు వాటిమీద పెట్టుకొని ఆయెడ్లద్వయమును పెంచుతారో చూచారా! ఆ రామున కర్థముగాని భాషలేదు! భావమూలేదు. తన యజమాని కొరకై ఆయెద్దు యెన్ని కష్టాలైనా పడుతుంది. ఆద్రోహి భుజంగరావును ముప్పతిప్పలూ పెట్టిమూడు చెర్వులనీరు త్రాగిస్తుంది. తగిన ప్రాయశ్చిత్తంచేస్తుంది. పొలంలో నీరుపడేస్థలం తన యజమాని చంద్రయ్యకు చూపిస్తుంది. అదియు నమ్మిన బంటే!

చంద్రయ్య. సరళ పాత్రలు చక్కగా పోషింపబడినవి. చంద్రయ్య యెదుటమోసమునుగ్రహింపలేని యమాయకుడు. భుజంగరావుపై యతని భక్తి వినయములకు నమ్మకమునకు అంతులేదు! ఎంతో సహనంతో ఓపికతో సేవజేస్తాడు. చిట్టచివరకు తన పొలంలో గడ్డి తీసికెళ్ళి యజమానికి సమర్పించుటకు సంసిద్ధుడౌతాడు. అట్టి సందర్భంలో యజమాని తుపాకిగుండ్లకు గురియౌతాడు. చంద్రయ్య అపారసేవానిరతిని, భుజంగరావు దౌర్జన్యమును మదాంధతను, యెంతో యౌచిత్యంగా చూపించారు దర్శకులు. చంద్రయ్య యజమానిని నమ్మినబంటు.

ఆంధ్రదేశపుపల్లెలలో ప్రజలనిత్యజీవితము ఈచిత్రమున బహుచక్కగా చిత్రితమైనది. లక్ష్మి (సావిత్రి) పాత్రమనోరంజకముగనున్నది. ఈమె శీలము చక్కగపోషింపబడినది. ఈమెను నాయకురాలు, సత్యభామఅంటాడు భుజంగరావు, ఆమె నిజముగ కథానాయకురాలే. పల్నాటి వీరనారీమణి నాగమ్మను తలపింప జేయుచున్నది. సత్యభామకేమి సత్యభామ యెంత చాకచక్యంతో కృష్ణుని రథంనడిపిందో! అంతసామర్థ్యంతో లక్ష్మి యెడ్లబండినితోలి పందెముగెలుస్తుంది. భుజంగరావు అసూయకు గురియౌతుంది. చిత్రంలో యీమె ప్రవర్తనలో గంభీరత. నడకలోగంభీరతమూర్తీభవించినవి.

కథ బహువేగంగా పరుగెత్తుతుంది. లక్ష్మి, ప్రసాదుల. సరళ, దేవయ్యల వివాహములతో కథసుఖాంతమగుచున్నది; అదియుచిత్రమునకు విశిష్టతను గూర్చుచున్నది. ఇట్టి మహోజ్జ్వలచిత్రాన్ని ప్రేక్షకులకు కానుకగా సమర్పించిన నిర్మాతలు యింకను యిట్టివినోద, విజ్ఞానదాయకములగు చిత్రములను నిర్మించి ప్రేక్షకుల తనవితీర్తురని యాశిస్తున్నాము.

— యశోదాదేవి

ఆనందవనం

శ్రీమతి ఫ్రెడా బేడీ

అనువాదం : పి. ఎస్. గోపాల్

సాంఘిక సంక్షేమ కార్యకలాపాలను చూడటానికి దేశం నలుమూలలా పర్యటించి దాదాపు ఐదారు సంవత్సరాలు కావస్తోంది. ఈ నా పర్యటనలో మధ్య భారత్‌లోని వరోరా గ్రామానికి వెళ్ళడం తటస్థించింది. వరోరా సేవాగ్రామానికి సమీపంలో వుంది. ఈ గ్రామంలోనే ఒక వందఎకరాల స్థలంలో శ్రీ ఎన్. డి. ఆమ్టే కుష్ఠురోగులకోసం 'ఆనందవనం' అనే ఆశ్రమాన్ని నెలకొల్పారు. ఈ స్థలాన్ని ప్రభుత్వంవారు ఈయనకి మజరా అరణ్యాన్నుంచి ఉచితంగా ఇచ్చారు. మొట్టమొదట ఈప్రదేశం రాళ్ళూ రప్పలతో అడుగు పెట్టడానికి కూడా వీలులేకుండా వుండేది. ఎందుకూ పనికిరాని భూమితో, సంఘానికి 'ఎందుకూ పనికిరాని కుష్ఠురోగులతో ఈ మహత్తరకార్యాన్ని శ్రీ ఆమ్టే ప్రారంభించారని' ఈ ఆశ్రమాన్ని చూడ్డానికి వచ్చినవారిలో ఒకరు అన్నారు!

నేను రైలుదిగి ప్లాట్‌ఫారంమీద అడుగుపెట్టేసరికి దాదాపు ముప్పైఅయిదుసంవత్సరాలయువకుడు నవ్వుతూ నాకు స్వాగతం చెప్పాడు. ఆయనప్రక్కనే ఆయన భార్య ప్రశాంతమైన చిరునవ్వుతో, నన్నాహ్వానించారు. వరోరాకి వచ్చేజనమే తక్కువ. నూటికీ కోటికీ ఒకళ్ళొస్తూంటారు. కాని నన్ను ఆమ్టే దంపతులు సులభంగానే గుర్తుపట్టారు. మేమంతాకలసి స్టేషనుబయటికి వచ్చేటప్పటికి అక్కడ ఒక మోటారుట్రక్కు సిద్ధంగావుంది. దాని నిండా కాళీపాలపీపాలు వున్నాయి. ఇద్దరు చిన్న పిల్లలుకూడా ఆట్రక్కులో వున్నారు. వీళ్ళిద్దరూ మా పిల్లలని ఆమ్టే దంపతులు నాకుపరిచయంచేశారు. నిజానికి ఈ ఇద్దరు పిల్లల్ని ఆమ్టే దంపతులు పెంచుకుంటున్నారు. ఈ ఇద్దర్నీ కుష్ఠురోగంతో బాధపడుతూన్న వాళ్ళ తల్లిదండ్రులు వదలిపెట్టేశారు. అప్పటి నుంచీ ఆ పిల్లల్నిద్దర్నీ ఆమ్టే దంపతులు తమ స్వంతపిల్లల్లాగే పెంచుకుంటున్నారు. ఇందులో పెద్దవాడివయస్సు, పది సంవత్సరాలు, చిన్నవాడివయస్సు ఎనిమిదిసంవత్సరాలు. వీళ్ళిద్దర్నీకాక ఆమ్టే దంపతులు ఇంకొక పిల్లవాణ్ణి కూడా పెంచుకుంటున్నారు. ఇతని తల్లితండ్రులు కూడా కుష్ఠురోగంతో బాధపడుతూ ఆ కుర్రవాణ్ణి పెంచేభారం ఆమ్టే దంపతులకి అప్పగించారు.

మేమందరం మోటారు ట్రక్కుమీద ప్రయాణం సాగించాం. దారిలో ఆమ్టేదంపతుల పిల్లల్ని వాళ్ళ స్కూలుదగ్గర మోటారు మీదఎక్కించుకుని ఆశ్రమం వైపు సాగిపోయాము. సాధారణంగా ఈ పిల్లలు ప్రతి రోజూ టాంగామీద పదిమైళ్ళప్రయాణంచేసి ఈ స్కూలుకి వెళ్ళి వస్తూంటారు. ఈ పిల్లలు ఎంతో చలాకీగా తెల్లటి ఖద్దరు దుస్తులు వేసుకుని వున్నారు. వాళ్ళని తీసుకువెళ్ళడానికి మోటారు ట్రక్కు రాగానే వాళ్ళకి అందలంఎక్కినట్లువుంది!

మా మోటారుట్రక్కు "ఆనందవనం" లో ప్రవేశిస్తూండగానే విద్యుద్దీపాలతో పద్నాలుగు పెంకుటిశాలల్ని వరుసగా నేను లెక్కపెట్టాను. అప్పుడే మేతకు వెళ్ళిన ఆలమందలు నిండుగామేసి ఇళ్ళకుతిరిగివస్తున్నాయి. ఆమ్టే దంపతులు వాటిని ఎంతప్రేమతోచూస్తున్నారో మెరిసేకళ్ళతో కలకలలాడే వాటిముఖాలే నాకు చెప్తున్నాయి. వాటిలో ప్రతి ఆవునీ, దూడనీ, పేరుపెట్టే పిలుస్తారు, ప్రతిఆవూ రోజుకి ఎన్నిపాలిస్తుందో క్రమం తప్పకుండా లెక్కవేస్తారు. ఈ మంద అంతటికీ కండలు తిరిగినదండలతో చెయ్యెత్తుమనిషిని లక్ష్మణ్ పెద్ద. చింతనిప్పుల్లాంటి కళ్ళతో, కోరలు తెరచుకుని ముందుకు దూకేపెద్దపులిని కూడా చీల్చిచెండాడే కొమ్ములతో రంకెవేసే ఆబోతు మెడ[illegible]సెలుపుప్పుచ్చు కొని ఒకయువకుడు ఆవైపు వస్తున్నాడు. అంత ఆబోతునీ తన గుప్పిట్లోవుంచుకున్న శక్తీ, ఆత్మవిశ్వాసం

అతనిముఖంలో కనపడుతూనేవుంది. ఆయువకుడు కూడా పాపం కుష్టురోగంతోబాధపడుతున్నవాడే! మొత్తం ఆశ్రమమంతా సహకారవిధానంమీదనే నడుస్తూందని ఆమ్టే నాతోచెప్పారు. ఆశ్రమంలో ప్రతిరోగికీ రోజూపరిశుభ్రమైనపాలు ఒక పౌను ఇస్తారు. అంతే కాక, వాళ్ళందరూ ఆనందవనానికి భాగస్వాములే.

"ఇంత మంద తయారవడానికి బహుశా మీరు చాలా ఖర్చుచేసి వుండాలి ఆమ్టే" అన్నాను నేను.

ఆమ్టే ముఖంలో గతమంతా ఒక్కసారిజ్ఞప్తికి వచ్చినట్లు నాకనిపించింది.

ఆమ్టే చెప్పడం ప్రారంభించారు: ఈ ఆశ్రమాన్ని 1951 జూన్ 21 వ తేదీన నెలకొల్పాము. ఒక చిన్న గుడిసె, కొద్దిపాటి వంటసామాను, ప్రభుత్వం ఇచ్చిన అడవి, ఒకకుంటిఆవు- వీటితో ప్రారంభించాము. ఆకుంటిఆవు ఈనాటికీ మాతోవుంది. ఇప్పుడున్న మందఅంతా దానిసంతతే! బాగాముసలిదైపోయి కుంటుతూ నడుస్తున్నా, ఎంతో గౌరవభావంతో ఆ ఆవుకి అందరూ నమస్కరిస్తూంటారు. ఈ ముసలిఆవు చాలా మంచి దూడల్ని పెట్టింది. ఇప్పుడున్న మొత్తం 317 ఆవులు ఏడాదికి 60,000 పౌన్ల పాలు ఇస్తాయి. ఈ పాలని అమ్మడంవల్ల బాగా డబ్బువస్తూంది కోడె దూడలకి మంచి గిరాకీవుండటంవల్ల వాటివల్ల కూడా బాగా డబ్బు వస్తూంది. ఇంతవరకూ వీటివల్ల 8000 రూపాయలు ఆదాయం వచ్చింది. అంతేకాకుండా ఎందుకూ పనికిరావనుకున్న ముసలి దూడలకి, కుంటీ గ్రుడ్డి దూడలకీ మేముఆశ్రయంఇస్తున్నాము. వాటిని మేపడానికి మేము చేసే ఖర్చుకూడా ఏమంత వుండదు. ఈ బీళ్ళలో సమృద్ధిగా గడ్డి పెరుగుతుంది. వాటిలోపడి అవి కడుపునిండా మేస్తూంటాయి. వీటివల్ల మాకువచ్చే పేడ ఎరువురూపంలో మేము పెట్టే మేతకంటే ఎన్నోరెట్లు ఎక్కువఖరీదు చేస్తుంది- ఇంతలో ఒకదూడ మావైపు నడచివచ్చి సంతృప్తిగా మెరిసేకళ్ళతో ఆమ్టే ఒడిలోతలదూర్చి నిలుచుంది- నోరులేని జీవాలకికూడా శ్రీ ఆమ్టేఅంటే ఎంత అప్యాయం! భారతీయసాంఘిక సంక్షేమరంగలో అగ్రశ్రేణికిచెందిన కొద్దిమందిలో శ్రీ ఆమ్టే ఒకరని ఆక్షణంలోనే నాకొక అభిప్రాయం ఏర్పడింది. ఆమ్టేకి తనరాష్ట్రం తప్పించి బయటప్రపంచంతో సంబంధం లేకపోయినా తేనెటీగ కొంచెం కొంచెంగా తేనెను కూర్చినట్లు అనేకమందిస్నేహితుల్ని ఆకర్షించి, వారిసహాయసహకారాలని ఆయన పొందగలిగారు. క్రమంగా ప్రపంచంలోని అనేకదేశాలవారు ఆమ్టే చేస్తూన్న అమూల్యమైనసేవకి ముగ్ధులై తమశక్తి వంచనలేకుండా సహాయంచేయ పూనుకొన్నారు. "సర్విస్ సివిల్ ఇంటర్‌నేషనల్" అనే సంస్థ ఆమ్టే దంపతులకి సహాయంచేయడానికి ఎన్నోసార్లు ఎంతో మందినిపంపించింది. ఆనందవనంలో వుండే రోగులలో ప్రతిఒక్కరూ తమవలన కావలసినపనిఅంటూ ఒకటి ఉన్నదనేగర్వంతో, ఆత్మవిశ్వాసంతో ఉత్సాహంగా పనిచేస్తారు. ఈసంతృప్తే వాళ్ళ జీవితాలను ఆనందమయంగా చేస్తూంది.

'ఆనందవనం' దానిపేరుకితగ్గట్టే ఆనందానికి నిలయమనే చెప్పాలి. ఆనందవనంలో పండే పంటల్ని ఆశ్రమంలోవుండే రోగులే కాపలాకాస్తూ వుంటారు. అమూల్యమైన, అనేకులకుజీవనాధారమైన పంటల్ని తాము అడవిపందులు, పక్షులూ పాడు చేయకుండా కాచుకుంటూన్నామనే ధీమా ప్రతిఒక్కరిలోనూ నాకుకనిపించింది, చేలమధ్య అక్కడక్కడ కట్టిన మంచెలమీదకూర్చొని కేకలువేస్తూ పక్షుల్ని తోలడం చేలచుట్టూ వేసిన చిన్న చిన్న గుడిసెలలో పొంచివుండి రోగానికి బలియైన అచేతివ్రేళ్ళతోనే బల్లేలతో అడవిపందుల్ని తరిమికొట్టడానికి సిద్ధంగా వున్న ఉత్సాహవంతులైన ఆశ్రమవాసుల్నిచూస్తే నాకెంతో ఆశ్చర్యంవేసింది. ఇక్కడ పండే వరి, బటాణీ, రాగులు మొదలైనపంటల్ని అడవిపందులు నాశనంచేస్తూంటాయి- అంతవరకూ, ఎంతోఉత్సాహంతో నాకు వాటినన్నిటి నీచూపిస్తూన్న ఆమ్టే ముఖంలో అడవి పందుల్ని తలచుకొనేటప్పటికి విచార రేఖలు కనుపించాయి. "ఈ పందుల్ని రక్షించుకోడానికి తుపాకీ ప్రేల్చడంలో ఆరితేరినవారు అధమపక్షంఅరుగురైనా కావాలి. నాదగ్గర రెండుతుపాకులే ,ఉన్నాయి. కాని అడవి పందులబారినుండి పంటల్ని రక్షించడానికి ఇవి సరిపోవు."అన్నారు ఆమ్టే- అయినా జీవహింసచేయడమా- అనే మీమాంసకూడా ఆమ్టేని వేధిస్తూంది.

ప్రతి దీపావళికీ ఆనందవనంలోని ఆవుల్ని చక్కగా అలంకరించి వరోరా గ్రామంలో చందాలువసూ చేయలుడానికి ఊరేగింపుగా తీసుకువెడతారు. నవీనభారతంలో పురాతన సంస్కృతి ఛాయలు ఇంకాచెరిగిపోలేదనడానికి ఇది ఒక చక్కని నిదర్శనం! అధునాతన వ్యవసాయ పద్ధతులలో ఇక్కడపంటలు పండిస్తూన్నారు. కొత్తగా ఆరు నూతులు త్రవ్వారు. చేలకి నీటిని సరఫరా చేస్తూ

న్నారు. ధాన్యపుమరకూడా ఒకటి వుంది. మిరియాలు పుష్కలంగా పండిస్తున్నారు. కూరగాయలు, ధాన్యం సమృద్ధిగా పండుతూన్నాయి. ఆశ్రమ వాసులకి సరిపోగా, మిగిలినవాటిని అమ్మగా ఈయేడు 23,250 రూపాయల ఆదాయం వచ్చింది!

కుష్ఠురోగం బాగాముదిరిచనిపోవడానికి సిద్ధంగా వున్న కొందరు తప్ప, తక్కిన వారిలో ప్రతి ఒక్కరూ ఒక్క నిమిషంకూడా వృథాచేయకుండా ఏదో ఒక పని చేస్తూనే వుంటారు. ఇందులో యువకులు తక్కిన రోగులకి సాయంచేయడం, కొన్నాళ్ళతర్ఫీదు- తరువాత ఇంజక్షన్లుఇవ్వడం చేస్తుంటారు. ఆడపిల్లలు నూలు వడకడం, కుట్టుపనీ నేర్చుకుంటారు. మేకల్ని కూడా మేపుతూంటారు. ఇక్కడ తర్ఫీదు పొందినవారిలో చాలామంది వ్యాధి నయమవగానే తమ తమవూళ్ళకి వెళ్ళి స్వతంత్రజీవనానికి అలవాటుపడి, గౌరవంగా జీవిస్తుంటారు.

నానాటికీ పెరుగుతూన్న మేకలమందనిచూపించి "ఈ మంద అమూల్యమైన ఎరువునిస్తుంది. మేకల్ని పెంచడంలో ఎంతలాభంవుందో ఇప్పుడిప్పుడే నాకు తెలుస్తూంది" ఆమందతోవున్న ఒకముసలి మనిషిని చూపించి— "కుష్ఠురోగంతోబాధపడుతూన్న ఈమె కూడా ఒక చిన్నవంకకత్తి వున్నగడతో చెట్ల ఆకుల్నీ, రెమ్మల్నీకోసి ఈమేకల్ని పెంచుతూంది. ఆమె దానిద్వారా తనఖర్చుకికావలసిన పైకాన్ని రోజూ సంపాదిస్తూంది-" అన్నారు శ్రీ ఆమ్టే!

ఆశ్రమంలోవుండేవారికి సేవ చేయడంమాత్రమే కాక వరోరాలోవుండే పాఠశాలలద్వారా పిల్లలందరికీ 'కేర్' సంస్థవారూ, 'ఎన్. సి. సి. ఐ' సంస్థవారూ విరాళంగా ఇచ్చిన పాలపొడినిపంచేబాధ్యత కూడా శ్రీ ఆమ్టే వహించారు. వరోరాలో వుండే 2,800 మంది పిల్లలు ప్రతిరోజూ శ్రీఆమ్టేని తలుచుకుంటూ వుంటారు. ఇంతకంటె ఆశ్చర్యకరమైన విషయం ఆమ్టే దంపతులు' ఆనందవనానికి చుట్టుపట్లవుండే పది గ్రామాలలో కేంద్రాలు స్థాపించి, ఒక్క సంవత్సరంలోనే 44,607 మంది కుష్ఠురోగులకి సేవచేశారు. ఆశ్చర్యకరంగాలేదూ? బొంబాయి, మధ్యప్రదేశాలలో కుష్ఠురోగులసమస్య అతిక్లిష్టమైనది. ఒక్క ఆమ్టే దంపతులీమహాభారాన్ని ఎంతకాలమని మోయగలరు?

మరొక్కసారి వంటింట్లోకివెళ్లి సాధనా ఆమ్టేని చూశాను. ప్రశాంతమైన ఆమెముఖంలో ఎంత సహనం, ఎంతదయ ఉట్టిపడుతూన్నాయి!

ఆనందవనానికి ప్రారంభోత్సవం చేసి, దీవించినది శ్రీ వినోబాభావే: భారతీయ సంస్కృతికీ భారతస్త్రీ సహనానికీ ఉదాహరణగా శ్రీ వినోబాభావే తమప్రార్థన సమావేశాల్లో ఎన్నోసార్లు ఆమ్టేదంపతులను గురించి చెప్తూంటారు.


ఆనందవనంలో పండేపంటలవల్ల చాలా భాగం, అక్కడి రోగుల కయే ఖర్చు చేస్తూంటారు. కాని పంటలు పండనప్పుడు ఆమ్టే దంపతులు పడేఆందోళన ఇంతింతని చెప్పలేము. పంటలుపండినా, పండక పోయినా రోగులకి తిండీ, చికిత్సా తప్పదుకదా; కొంత వరకూ కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ, పబ్లిక్ వెల్ఫేర్‌ఫౌండేషన్ (అమెరికా) లాంటి సంస్థలూ సహాయం చేస్తాయి; ఫ్రాన్సులో కూడా "ఫ్రెండ్స్ ఆఫ్ ఆనందవన" అనేసంస్థ నెలకొల్పబడి వీలైనంత వరకూ సాయంచేస్తూంది. కానిఈసహాయం సముద్రంలో ఒకనీటి కణంలాంటిది. వరోరాలోని ప్రజలూ, దేశం వివిధప్రాంతాలలో శ్రీ ఆమ్టేకి తెలిసిన స్నేహితులూ, ఆమ్టే దంపతులు చేస్తూన్న సేవను విన్న అజ్ఞాత మిత్రులూ తమతమ విరాళాలను పంపుతూ వుంటారు. అయినా, ఇంకా వారికి ధనరూపంలోనూ, శ్రమదానం రూపంలోనూ ఎంతగానో సహాయం కావలసివుంది. ఇందుకోసం దేశంనలుమూలలా తిరగడానికి శ్రీ ఆమ్టేకి తీరికలేకపోవడమేకాక, ఆరోగ్యమూ అంతబాగాలేదు.

నవ భారతదేశంలో పెద్ద పెద్ద ప్రాజెక్టులూ, ఫ్యాక్టరీలూ దర్శించటానికి బయలుదేరినప్పుడు ఆనంద వనాన్ని కూడా చూడవలసిన క్షేత్రాలలో ఒకటిగా మనం గుర్తుపెట్టుకోవాలి. నవభారతనిర్మాణంలో ఆమ్టే దంపతులు చేస్తూన్న సేవకి తోడుగా మనంకూడా వస్తురూపంలోనో, శ్రమదానం రూపంలోనో సాయపడడం విధిగా భావించుకోవాలి. ఆనందవనంలో (వరోరా, చాందాజిల్లా, బొంబాయిరాష్ట్రం) మహారోగి సేవాసమితికి దంపతులు మౌనంగా, ఏవిధమైన ఆడంబరంలేకుండా చేస్తూన్న నిరంతర సేవకి మనం ధన్యవాదాలర్పిద్దాం.'

కొత్తగా కనిపెట్టబడిన మందులు కుష్ఠురోగాన్ని జయిస్తున్నాయి. కాని ఈరోగంతో బాధపడుతూన్న వేలకొలది దప్రజలకి ఇవిఉపయోగ పడాలంటే ప్రపంచంలో ఆమ్టే దంపతుల వంటివారు అసంఖ్యాకంగా సేవారంగంలోనికి దిగాలి. అప్పుడే ఆమ్టే దంపతులసేవ సఫల మౌతుంది.

★

ద్వితీయ దశ



అన్ని రాష్ట్రాలలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న కొన్ని ప్రత్యేక ప్రాంతాలలోను, రెగ్యులేటెడ్ మార్కెట్లలోను మెట్రిక్ తూకాలు 1958 అక్టోబరు 1వ తేదీ నుండి ప్రవేశపెట్టబడ్డాయి. పూర్తిగా అమలుపరచడానికిగాను అప్పట్లో రెండేళ్ల వ్యవధి నిర్ణయింపబడింది.

ఈ రెండేళ్ల వ్యవధి 1960 సెప్టెంబరు 30వ తేదీతో ముగుస్తుంది. ఆ తర్వాత పై చెప్పిన ప్రాంతాలలో మెట్రిక్ తూకాల వినియోగం నిర్బంధమవుతుంది.

ద్వితీయ దశ ప్రారంభించడానికి అప్పుడే ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశంలోని మిగతా ప్రాంతాలకు కూడా ఈ పద్ధతి విస్తరించబడుతుంది. కేరళ రాష్ట్రమంతటా మెట్రిక్ పద్ధతి తూకాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఇతర రాష్ట్రాలుకూడా త్వరలోనే ఈ పద్ధతిని అవలంబిస్తాయి.

మార్పు మన మంచికే

మెట్రిక్ పద్ధతి

అంతటా ఒకే పద్ధతి - ఎంతో సులభమైనది

భారత ప్రభుత్వం వారిచే జారీ చేయబడినది

DA 59/541

పదునాల్గేండ్ల వయస్సునన్ కలముఁ జే
బట్టించినావమ్మ శా
రద ! యాశీర్వచనమ్ము లిచ్చిరి గురుల్,
రంగారు సింగారముల్
పదబంధమ్ములు కూర్చి మించు కవితా
వ్యాసంగులు న్నారిలన్.
సదసత్కావ్య పరార్ధ్య సంగ్రహణ సం
శక్తిన్ ననుం జూడుమా !

ఉదాసగించితినమ్మ ! కావ్యములలో
నూరించుపాండిత్యమున్
సద్యస్ఫూర్తి గ్రహింపనెంచి వినయా
సక్తంబునౌ బుద్ధితో
పద్యాలంకరణంబులన్ ప్రతిభలే
ప్రాపింపగా జేయుచున్
విద్యాదేవత ! నన్నుఁ జేయుమ కవిన్-?
—వీడంగ నజ్ఞత్వమున్.

—బాలశ్రీ

FORM IV

[Rule 8]

(As Prescribed in the Registration of Newspapers (Central), Rules, 1959

Statement about ownership and other particulars of Andhra Mahila

1. Place of Publication ... Mylapore, Madras.

2. Periodicity of its publication ... Monthly.

. Printer's Name ... T. G. Hymavathi.
Nationality ... Hindu,
Address ... Andhra Mahila Sabha, Mylapore Madras.

4. Publisher's Name ... T. G. Hymavathy,
Nationality ... Hindu,
Address ... Andhra Mahila Sabha, Mylapore, Madras.

5. Editor's Name ...
Nationality ... Hindu,
Address ... Andhra Mahila Sabha, Mylapore Madras.

6. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding more than one per cent of the total capital. — "Andhra Mahila" journal is owned printed aud published by Andhra Mahila Sabha, which is a social service organisatiou, registered under Act XXI of 1860. No individual has any financial interest in the publication.

I, T. G. Hymavathi, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

(Sd. T. G. Hymavathy)
Signature of publisher

Date 10-3-1960

కడలి సందేశం

* కూచి సీతాదేవి *

వేదనా భరితనై భారమౌ హృదితోడ
నీ దరికి చనుదెంచి నాదు మనవిని నీకు
వినిపించిపోయెదను వినుము సంద్రమా!
ఈ వెన్నెలల వెలుగు, నీయలల తుంపురులు
నాదు తాపము మాన్పగాలేక పోయినవి
నామాట లెరిగింపుమా! పతికి నీ యలల కబురంపుమా!

ఆ దరిని యతడుండె- ఈ దరిని నేనుంటి
ఇరువురకు నీవు మాకడ్డుగా నున్నావు.
అతడొకవేళ నీ దరికి వచ్చిన అతని పాదము సోకి
నామాటగా నీవు నీదు తరగలచేత నతని గారియవెట్టు
నాదు తలపును మనసుకు వచ్చునటు లెటులైన
నా మనవి యెరిగింపుమా! యోకడలి! నీయలల కబురంపుమా!


ఇష్ట సఖులను గూడి, ఇసుకలో విహరింప
వచ్చియుండిన కొంతుగురుతేదా యని నీవు
సందియము బడబోకు సంద్రమా నీవు,
భావుక హృదయుడు సుధాభాసు రాంగుండు.
దక్షిణ నాయకుడగుచు తనరుచుండును యతడె,
యని మనసు నెంచికొని నీయలల కబురంపుమా॥

అతని యడుగుల జాడలవి తెలియుజుమి నీకు
అతి సుతారంబుగా అనునవి కన్నులకు.
ఎప్పుడూ వికసించి హసియించు నగుమోము
కాంతి పుంజెము కన్నులలరగానుండు
అతడె నావాడని యదియె తెలియును నీకు
నామాట లెరిగింపుమా- యోకడలి. నీయలల కబురంపుమా!

హృదయమంతా నీపై నిలిపికొని యున్నదని.
గ్రామీణ యగుయమాయికగాన పొమ్మనకు
చిన్ని జాజులు. మల్లె సౌరభంబిదిగాదు
వకుళమాలికయిది వాడిపోయిన గూడ
ఆకుసంపగి యిది పచ్చహరియించి పోయినా.
యని యెంతో యెరిగింపుమా- నీ యలల కబురంపుమా॥

నా మనసు బోధించి యతని పాదరజంబు
యొకయింత కొని తెమ్ము నీదు తరగలతోడ
అదియె చాలును నాకు ఆత్మ బలంబు
అదియె నా జీవనాత్మౌషధంబు గా
నేనెంచుకొని యుందునో కడలిరేడా!
నాహృదయ మెరిగింపుమా! యోకడలి, నీయలలకబురంపుమా!

తీరిక వేళలలో
కూడిక చేసేపని



ఊరి పెద్దలు మెళకువతో అంతా ఏర్పాటు చేయడంవలన పూరీ జిల్లా (ఒరిస్సా) లోని తీస్‌పూర్ గ్రామస్థులు తమ తీరిక వేళలలో పనిచేసి కొంత కూడబెట్టగలుగుతున్నారు.

అర్జున్‌దాస్ అనే ఆ పూరి యువకుడు ఒక బహుళార్థ సాధక సహకార సంఘం స్థాపించాడు. వడ్రంగి పనిలో శిక్షణ నివ్వడమే కాక, ఆఫీసులకూ, ఇతర సంస్థలకూ కావాల్సిన కుర్చీలు, మేజాలు, కిటికీలు, ద్వారబంధాలు తమ కార్ఖానాలో తయారుచేసి ఇస్తారు, ఈ సంఘంవారు.

ఈ సంఘం వారు ఏర్పాటుచేసిన కొబ్బరిపీచు పరిశ్రమకూడా ఎంత లాభకరంగానూ నడుస్తూంది. త్రాళ్లు, బరకాలు తయారుచేసి చుట్టుప్రక్కల గ్రామాలలో వీరు అమ్ముతూంటారు.

గ్రామీణ వృత్తులను
ప్రోత్సహించండి - తద్వారా
అతోధికంగా ఉపాధి, ఆదాయ
సౌకర్యాలు కలిగించండి

ప్రణాళికకు సహకార మివ్వండి
మీ మేలుకు మీరు కృషిచేయండి

DA 59/514

ప్రపంచ కథలు

మార్కోపోలో ప్రపంచ చరిత్ర

చరిత్ర నొకపరి సింహావలోకన మొనర్చిన జగజ్జేతలు కాగోరి, యేక -చ్ఛత్రాధిపతులుగను, సామ్రాట్టుగను పాలించి విఖ్యాతి గాంచిన చక్రవర్తు లెందరో గలరు. వారిలో అలగ్జాండరు; నెపోలియను గజనీ మహామ్మదు, ఔరంగజేబు సుప్రసిద్ధులు. ముస్సోలినీ, హిట్లరు, అట్టినిరంకుశత్వమును, దిగ్విజయమునేవాంఛించిరి. కాని ప్రపంచ చరిత్రను రచించుట యను మహత్తర కార్యమునకు దొరకున్న మహనీయులు అరుదు, మధ్య యుగమున మార్కోపోలో, ఆధునిక యుగములో హెచ్. జి. వెల్సు, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, అట్టి యుత్కృష్ట కార్యసాధకులైరి.



ఆధునిక ప్రపంచముతో సరిపోల్చిన, మార్కోపోలో యెరిగిన ప్రపంచము చాలచిన్నది. చారిత్రక ప్రమాణములకు సరిగ నిలువజాలదు. రచయిత చరిత్రను కాలపరిమాణములతో సరిచూడలేదు. మార్కోపోలో తాను పయనించిన దేశములు, అచ్చటి తాత్కాలిక రాజకీయ, సాంఘిక, నైతిక, పరిస్థితులు, వాణిజ్య, సాహిత్య, సంగీత, జ్యోతిష, భౌగోళిక విశేషములు, యింకను తను కన్న, విన్న విషయము లన్నియు, ప్రపంచ చరిత్రలో పొందుపర్చెను. జినోవా కారాగారములో నున్నప్పుడు మార్కోపోలో తన మేధా సంపద నుపయోగించి బహు చక్కగ అతి నైపుణ్యముతో, జాగ్రత్తతో కథలు ప్రేమ గాధలతో సహా ప్రపంచ చరిత్రను రచించెను.

మార్కోపోలో 13 వ శ॥ లో వెనీసు నగరములో జన్మించెను. వీనిది యప్పటికి 200సం॥ లుగ విదేశ వర్తక, వ్యాపారములు వృత్తిగాగల డల్మేషి యను వంశము. తండ్రి నికోలో పోలో. పసితనమునుండియు హార్బరులో యోడలపరికించుట, నావికులు జెప్పు కథలు వినుట యందు మార్కోపోలో యెక్కువ యాసక్తి

డాక్టర్ శ్రీమతి వారణాసి యశోదాదేవి
ఎం. ఏ. ఎం. లిట్. డి. లి.

గల్గియుండెను, అప్పటికి పాశ్చాత్యుల కంటబడ నటువంటి ఆసియాసీమ, అందలి దంతములు, వజ్రములు, చీనాంబరములు, వీని గూర్చి మార్కోపోలో విని యుండెను. పదుమూడేండ్ల ప్రాయమున తండ్రి, పెత్తండ్రితో కూడ తాను కలలు గంటున్న ఆసియాకు ప్రయాణ మయ్యెను-

అర్మీనియా, టర్కోమానియా, మెన టోలియా, పర్షియా, ఆర్మూజ్ దేశములందలి విశేషములను మార్కోపోలో చెప్పెను. అటు పిమ్మట బాక్. బడక్షాన్, పామిర్లమీదుగ కాశ్మీర దేశము బ్రవేశించి, యచటి ప్రజల తాంత్రిక విద్యలను, స్త్రీల సౌందర్యమును వర్ణించెను- మాబరు- అనగా పాండ్య రాజ్యమును, మోటుపల్లె రాజ్యము- అదియే ఆంధ్ర కాకతీయ సామ్రాజ్యమును- సందర్శించెను; సింహళమును బుద్ధ సీమగ వివరించెను.

పాండ్యరాజ్యమున బహు చక్కని, పెద్ద వైన, విలువైన ముత్యములు, వెలలేని మణులు మార్కోపోలో దృష్టి నాకర్షించెను. రాజు సుందర పాండ్యదేవుడు ప్రపంచములోని రాజులందరి కంటెను మిక్కిలి ధన వంతుడట. సముద్రము నుండి ముత్యములు సేకరించు విధమును విరళముగ మార్కోపోలో వర్ణించెను, ముత్యముల వేట యందు నిపుణులను, చేపల వాత బడకుండ రక్షణకై తాంత్రికులను వెంట నిడికొని వేసవి కాలంలో వర్తక సంఘములు సాగరము నుండి ముత్యముల సేకరించుచుండిరి. ఈ సంఘములు తమ యార్జనలో పదవ భాగము రాజునకు, 20 వ వంతు తంత్రజ్ఞునకు యిచ్చుచుండిరి. ఈ ముత్యపు పురుగులు షుమారు 300 మైళ్ళు ప్రయాణము చేయ చుండెడివట.

పాండ్యరాజ్యమున మరణ దండన శిక్షింప కొని మృతుడగు చుండెనట. యే తత్కారణము పాప శమనార్థమేనని మార్కోపోలో గుర్తించెను. ఋణముల దీర్చు విధమును మార్కోపోలో వర్ణించెను. ఋణ దాత ఋణగ్రస్తుని చుట్టునొక వలయము గీయ గలిగిన పక్షమున, నా ఋణగ్రస్తుడు, ఋణ దాతకు ఋణము తీర్చిగాని, లేని యెడల తగిన సమాధాన మిచ్చిగాని. నా గీతను దాటవలెనట. రాజు కూడా నట్టి న్యాయమునకు బద్ధుడేనట, బాటలపై నిద్ర పోయిన వాని ధనమును నృప హృతమైన యెడల రాజు తాను యిచ్చుచుండెనట. కాని సందు గొందులలో బాటసారుల ధనము దొంగిలింప బడిన యెడల, నష్టపోయిన వారినే దొంగలని బట్టుకొనుచుండిరట. జనులు విగ్రహా రాధకులు; కామధేనువును బూజించుచుండిరి. దేవాలయములలో దేవుని సమక్షమున దేవదాసీలు నృత్యము జేయుచుండిరి; పాటలు పాడుచుండిరి. దేవుని నైవేద్యమును పురోహితులును, వేశ్యలును భుజించుచుండిరి.

మార్కోపోలో కాలమున కాకతీయ సామ్రాజ్యమును రుద్రదేవ మహారాజ నామముతో రాణీ రుద్రమదేవి పాలించుచుండెను. మోటుపల్లి రాజ్యమును రుద్రమదేవి సోదరి రాణి గణపమదేవి ధరణికోట రాజధానిగ బాలించుచుండెను. మార్కోపోలో ప్రత్యేకముగ ప్రశంసించిన మహా రాణి కోట గణపమ దేవియే. కోట రాజ్యములోను, కాకతీయ సామ్రాజ్య మందును ముఖ్యమైన రేవుపట్నమే మోటుపల్లి.

ఈ ప్రాంతమున వజ్రముల సేకరణా విధానము మార్కోపోలో దృష్టిని యాకర్షించెను. వున్నతమైన పర్వతముల మీద మిక్కుటముగ వర్షించి, లోయలలోనికి బ్రవహించి యెండలకు యింకిపోవును. అటు పిమ్మట నాస్థలము శోధిం

విపరీతమగు నాతప బాధకు భయపడి ప్రజలు యట్టి ప్రాంతముల దరిబోవ జంకుచుండిరి. ఆ లోయలలో త్రాగుటకు మంచి నీరు మృగ్యము; మీదు మిక్కిలి విషసర్పములు, క్రూర మృగములు మిక్కుటముగ నుండెను. కాబట్టి ధనము కొరకై ప్రాణములకు తెగించిన వారే పర్వత సానువులలో రత్నముల సేకరింప గల్గుచుండిరి.

కొండల నడుమ లోయలలోనికి బోవు మార్గము యగమ్యాగోచరము, అట్టి లోయలలోనికి వేటగాండ్రు మాంసపు తునకలను విసరుచుండిరి. లోయలలోని సర్పముల భక్షించుటకై గరుడ పక్షులు దిగి మాంసపు ముక్కలను తన్నుకొని బోవుచుండెను, ఆ పక్షులు యలవాటు ప్రకారము నిల్చు స్థలము లందు పొంచి యుండి వేటగాండ్రు వాని దరిమి, నేల బడిపోయిన మాంస ఖండముల గ్రహించి వానిని యంటుకొని యుండిన. వజ్రముల దీసికొనుచుండిరి. ఒక్కొక్క పరి గ్రద్దలు మాంస ఖండములను దినుచుండెను. కాని వజ్రాలను జీర్ణించుకొన జాలవు గదా! కనుక కొందరు వేటగాండ్రు గ్రద్దల గూండ్లకు బోయి రత్నాల సేకరించుచుండిరి.

ఇన్ని విధములుగ వెలలేని పృథు వజ్రములు మోటుపల్లి ప్రాంతములో దొరకుచుండెను. ప్రపంచములో మరెక్కడ యిట్టివి లభింపవనెను మార్కోపోలో. ఇవి యిచట నుండి పాశ్చాత్య దేశములకు రవానాయగు చుండెను.

ఆకాలపు మరొక విశేషమేమంటే, బహు సున్నితమైన వస్త్రములు- మస్లినులు ఆంధ్ర భూమిలో తయారగుచుండెను, ప్రపంచములో యే రాజు గాని, రాణిగాని నా మస్లినులు ధరింప గర్వించునని మార్కోపోలో రచించెను. కాకతీయ సామ్రాజ్య మందలి యాంధ్ర ప్రజానీకము విగ్రహారాధకులు; గోమాతను బూజించుచుండిరి. దేశము సమస్త సంపదలతో శోభిల్లుచుండెను ప్రజలు రాజ భక్తియు, రాణి ప్రజలపై వాత్సల్యమును గల్గియుండెను.

గ్రంథస్థ విషయముల బట్టి మార్కోపోలో ప్రపంచ చరిత్ర భారత దేశ చరిత్రను, ముఖ్యముగ యాంధ్ర చరిత్రకును, నమూల్యమైన యాధార మగుచున్నది. మార్కోపోలో చెప్పిన విషయములను తదనంతరము మన దేశమునకు వచ్చిన విదేశ యాత్రికులు రచనలు రూఢి పర్చుచున్నవి. 17 వ శ॥ లో ప్రాన్సిసు బెర్నియర్, సర్ ఆర్. యల్. స్టయిన్ మార్కోపోలో త్రోవలనే వెళ్ళి యున్నారు. సారస్వతములో మార్కోపోలో చరిత్ర స్థానము విశిష్టమైనదని బెనెడెట్టో యనెను. మార్కోపోలో గ్రంథము ప్రథమమున ఫ్రెంచి భాషలో విరచితమై తదుపరి యనేక భాషల లోనికి యనువదింప బడినది. ప్రథమమున యచ్చుపడిన గ్రంథములలో మార్కోపోలో ప్రపంచ చరిత్ర గలదు. ★

శ్రీమతి యమ్. చంద్రమ్మ (మంగుళూరు, కేరళ రాష్ట్రం) గారు, మహిళాసభ నర్సింగు హోమునకు 500 రూ. విరాళముగా యిచ్చారు. దీనితో పెద్దవారి మంచములు రెండు, పిల్లల వుయ్యలలు రెండు కొనడానికి నిశ్చయించాము. వీరికి మా కృతజ్ఞత.

శ్రీమతి. వి. లక్ష్మిపార్వతి

సెక్రటరీ

సంపద

కథానిక

కొమ్మూరి ఉషారాణి. బి. ఎ., బి. ఎల్.

"నేను సంపాదించినదంతా నా సొంతం, దీన్ని ఎవరూ పొందలేరు"

పంచతంత్రం కథల్లో స్వానుభవంతో ఎంతో జ్ఞానం సంపాదించిన ఓ వ్యక్తి పలుకులివి. ఈ విధమైన ఆత్మవిశ్వాసం ప్రపంచంలో చాలా అరుదుగా కనపడుతుంది.

సంపద అనేది మనకి అనేక విధాలుగా సక్రమిస్తుంది. వస్తురూపంలో కాకపోతే మేధసంపద అనేది వుంది. ఈ సంపద పొందాలనే ఆతురత మానవుల్ని అనేక పాపకర్మలకి గురిచేస్తుంది; హత్యాకాండకి కూడా. సంపదని ఏవిధంగా పంచిపెట్టాలి, అని కూడా మానవులు అనేక మార్గాలని కనిపెడుతున్నారు. కర్షకులు, పెట్టుబడి దారులు ఒకరి నుంచి ఒకరు వీలయినంత లాభం పొందాలని ప్రయత్నిస్తున్నారు. వ్యక్తి సంపద, ప్రజాసంపద, సంఘ సంపద- ఈ విధంగా కొల్లలుగా అభిప్రాయబేధాలు చెలరేగుతున్నాయి. ఇందులో ఏది మంచిది, ఏది చెడు, ఎవరి అభిప్రాయం సబబు అని తేల్చటం కష్టం. కానీ ఒక్కటి మటుకు నిజం. దీనికంతా మూలసూత్రం సంపదని పొందాలనీ యింకా యింకా అనుభవించాలనే తీవ్రకాంక్ష.

ఈ కాంక్ష చాలా చిత్రమైనది. ఈ జగన్నాటకంలో ఒక తెరవైపు నుంచి ఈ భూమ్మీదికి వచ్చి మరో తెరలోంచి అనంతంలోకి మాయమవుతారు మనుష్యులు. ఈ రెండు తెరలఅవతల, అంటే పుట్టక పూర్వం మృత్యువు అనంతరం మిగిలేది అంధకారం మాత్రమే, ఈ భూమ్మీద వుండే కొద్ది కాలంలో సంపద కొరకు ఒకరితో ఒకరు పోరాడటంకంటే మానవులు చేయగలిగింది ఏమీలేదా? ఆశించగలది ఏమిలేదా? జీవితానికి సార్థకత అదేనా? అలా ఓ రెండడుగుల నేల సంపాదించినంత మాత్రం దేమిటి?

ఈ సందర్భంలో వయిట్‌నామీలు చెప్పే ఓ రైతుకథ బహు చక్కగా వుంటుంది —

ఓపల్లెలో ఓరైతు, అతని భార్య వ్యవసాయం చేసి బ్రతుకుతుండేవారు. ప్రతి ఉదయం తురై పొలాల్లోకివెళ్ళి పనిచేసేవాడు. రైతు భార్య యింటిదగ్గర పనులు చూసుకుంటూ వుండేది. రైతు తండ్రి తండ్రికి ముత్తాతలు అలాగే జీవితం గడిపారు. బహుశః రైతు పిల్లలు అతని మనుమలు అలాటి జీవితమే గడుపుతారు. రైతుకి తన జీవితంపట్ల విసుగుదల, అసంతృప్తి లేదు. విషయాలని గురించి అతను ఆలోచించను గూడాలేదు. పొలాల మీద తనతోపాటు వ్యవసాయం చేసేందుకు వచ్చే వారినీ, ఈ ప్రపంచంలోని యితర వ్యక్తుల్ని కొంత ఆశ్చర్యంగానూ, కొంత సరదాగానూ పరికిస్తూ వుండే వాడతను. వారి చిత్ర విచిత్ర వేషాలు, ప్రవర్తన, అతన్ని

జీవితంపట్ల మరింత నిర్లిప్తుడిగా చేశాయి. ఈ ప్రపంచంలో ముఖ్యమైనదల్లా ఒక వ్యక్తి తను చేస్తున్న పనిపట్ల శ్రద్ధవహించటం. ముఖ్యమైన మనిషి తన ముందున్న వాడు, ముఖ్యమైన స్థలం తానున్నది, ముఖ్యమైన కాలం వర్తమాన కాలం అని తలపోశాడతను. జీవితంలోని మరే యితర సిద్ధాంతాలు, భావాలు అంటకుండా రోజులు గడిపివేశాడతను.

ఓరోజు ఉదయం ఎప్పటిచొప్పున రైతు పొలంలోకి వెళ్లాడు. నాగలి దున్నుతుంటే అతని కాలికేదో బరువుగా తగిలింది. ఒంగిచూశాడు. చిన్న పెట్టె. కానీ బరువుగావుంది. మూత తెరవగానే ధగ ధగ మెరుస్తూ లోపల బంగారం కనపడింది. రైతు మూతపెట్టేసి ఆ పెట్టె నక్కడే వదిలేశాడు. సాయంకాలం ఇంటికి వెళుతూనే జరిగినదంతా భార్యకి చెప్పాడు. భార్య అతని వంక నిర్ఘాంతపోయి చూసింది. "ఇంటికి ఎందుకు పట్రాలేదు. భగవంతుడి కానుక అది. అయ్యో రామ! ఇవేళిటికి ఎవరో ఎగరేసుకు పోయి వుంటారు" కోపం, దిగులు మిళితమైన కంఠంతో కల్లెత్తిచేసింది భార్య. "అది భగవంతుడి కానుక అయితే యింకా అక్కడేవుండి వుంటుంది. లేని పక్షంలో ఎవరో తీసుకుంటారు" అన్నాడు రైతు ఆవేశరహితంగా.

రైతు దంపతులమధ్య ఈ సంభాషణ జరుగుతుండగా గుడిసెప్రక్కట పొంచివున్న కొందరు దొంగలు ఈ మాటలువినటం తటస్థించింది ఒకరి ముఖాలొకరు సంతోషంతో చూసుకున్నారు. వాళ్లు. చప్పుడు చేయకుండా వెంటనే పొలం వైపుకి నడిచారు. రైతు చెప్పినచోట పెట్టె అలాగే పడివుంది. ఆ తొందరతో దాన్ని అంది పుచ్చుకుని మూత తెరిచారు. కానీ బంగారు బదులు పాములు ఎమరవగానే కేవ్వున కేక వేసి మళ్ళీ మూతపెట్టేశారు. తాటిప్రమాణాన కోపం పెల్లుబికింది వారికి. కళ్లు రోషంతో ఎఱుపెక్కాయి.

ఆ మర్నాడు రైతు పొలంలోకి వెళ్ళినప్పుడు పెట్టె కనుపించలేదతనికి. ఆ విషయం కొంచెం కూడా పట్టించుకోలేదతను. యథాప్రకారం సాయంకాలం వరకూ పనిచేసి యింటికి వెళ్ళాడు. జరిగిన సంగతి భార్యకి చెప్పాడు.

"అవునుమరి! బంగారం కనపడితే ఎవరన్నా వదులు కుంటారా యేం!"

ఆమె కంఠంలో హేళణ, కోపం ధ్వనించాయి ఆప్రాంతాల తిరుగుతున్న దొంగల చెవుల పడ్డాయి మళ్ళీ ఈ మాటలు. ఒళ్ళు మండిపోయింది వారికి. రైతుకి బాగా శాస్తి జరగాలనీ, రైతుని పాములు కరవాలనీ కోరుకుంటూ ఆపెట్టె నలాగే తీసుకువచ్చి పొలంలో వదిలారు. మర్నాడు రైతు దానివంక చూసి ఆశ్చర్యపడ్డాడు. కానీ దాన్ని ముట్టుకోలేదు. ఇంటికి వెళుతూనే విషయం భార్యకి చెప్పాడు. ఈ మాటు భార్యయిక మనసు దాచుకోలేక పోయింది.

"ఓ రోజు బంగారం కనుపిచటం! మర్నాడు మాయమవటం! మళ్ళీ కనుపించటం! మరీ చిత్రంగా వున్నాయి మీ మాటలు" ఎంతో చులకన, అపనమ్మిక స్ఫురించాయి ఆగొంతులో.

"నిజం! నామాట నమ్ము" అన్నాడు రైతు

"మరి తేలేదేం?" అడిగింది భార్య.

"భగవంతుడి కానుక గనుకే తిరిగి వచ్చింది"

"ఉహూ" తల అడ్డంగాతిప్పాడు రైతు.

"భగవంతుడి కానుక అయితే మన యింటికే వస్తుంది"

చాటున వుండి ఈ మాటలు వింటున్న దొంగల హృదయంలో ఒక్కటే ఉద్రేకం కలిగింది. రైతుమీద ఎలాగైనా కసి తీర్చుకోవాలి!

పగ! కసి!! వాళ్ళ రక్తం ప్రతీకార వాంఛతో ఉడుకెత్తింది. పళ్ళు పట పట కొరికారు. రైతు దంపతులు పన్నాగం పన్ని తమని ఆడిస్తున్నారని వారికి దృఢనమ్మకం కలిగింది. వాళ్ళకి మంచి గుణపాఠం నేర్పాలని తిరిగి పొలానికి వెళ్ళారు. ఆ పెట్టెని తీసుకువచ్చి రైతు గుమ్మంముందు పెట్టి, ఏమి జరుగుతుందో పొంచి వుండి చూడ సాగారు.

మర్నాడు ఉదయమే యథాప్రకారం రైతు పొలానికి వెళ్ళ ఉపక్రమించాడు. భోజనంపూర్తి చేసి వీధితలుపు తీశాడు, ఎదురుగా పెట్టె కన పడింది. వెంటనే భార్యని కేక వేశాడు. ఆమె పరుగు పరుగున వచ్చి పెట్టెమూత తీసింది. లోపల బంగారం ధగ ధగ లాడింది. దొంగలు ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవిచేశారు, వారి ఆశ్చ ర్యంమరి ఎన్నటికీ నిర్వృత్తి కాలేదు.

రైతు కుటుంబాన్ని ఐశ్వర్యం వరించింది. రైతు భార్య మంచి నగలు పెట్టుకుంది. చక్కని పట్టుబట్టలు కట్టుకుంది. కానీ రైతు యివేమీ పట్టించుకోలేదు. ఆకస్మిక ఐశ్వర్యం వరించింది అతనిలో కొంచెంకూడా చలనం కలిగించలేదు. అతని మనసు ఎప్పటి లాగున ప్రశాంతంగా వుంది. అతని దైనందిన జీవితం యథాప్రకారం గడచిపోయింది.

ఆ విధంగానే శేషజీవితాన్ని గడిపి అవతలి తెరలోని అనంతంలో కలిశాడు రైతు. ★

(ఆధారం: వయిట్నమీస్ కథ)

ఈ క్రింది పదిహేడుగురు, ఎలిమెంటరీ నర్సింగు, ఫస్ట్‌ఎయిడ్ పరీక్షలకు వెళ్లి ఉత్తీర్ణులయారు.

1 బి. వి. సుశీల. 2 టి సరోజిని, 3 టి జెబి, 4 బి గంగులమ్మ, 5 ఎన్ కమలమ్మ, 6 లైలాసరోజ. 7 ఎమ్ పద్మావతి, 8 బి రమణమ్మ, 9 టి శకుంతల 10 ఆర్ సత్యమ్మ 11 ఎమ్ సావిత్రి 12 వై శిరీష 13 డి సులోచన 14 ఎమ్ జయరమ్మ 15 ఎన్ వసంత 16 కె విమలావతి 17 ఎమ్ విశాలాక్షి

ఈ దిగువ 16 గురు మిడ్‌వైఫరీ పరీక్షలకువెళ్ళి ప్యాసయారు.

1 బి అలగ్జాండ్రమ్మ 2 ఎస్ అనసూయాదేవి 3 పి ఝాన్సీరాణి 4 టి సి క్రష్ణ 5 పి మనోర బాయి 6 ఎ నాగరత్నం 7 ఆర్ సత్యసావిత్రి 8 వై సుబ్బమ్మ 9 ఎస్ ఆంజనేయులు 10 ఎన్ ఎలిజబెత్ 11 కె కనకవల్లి 12 చి కృష్ణవేణి 13 టి మరియమ్మ 14 డి సరస్వతి 15 వి సత్యవతి 16 ఎన్ తిప్పమ్మ



అనగనగా ..

అనగనగా అని కథ చెప్పుదామనుకున్నాను- ఎవరికి మనుమరాలికి కాదు.

స్త్రీలోకానికి మహిళాసంస్థల చరిత్ర కథ చెప్పుదామనుకున్నాను - ఎంతటి మార్పు.- మహిళాభ్యుదయము మహోన్నత శిఖరాలను అధిష్టించి ఆకాశయానము వశము చేసుకున్నది. మహిళా లోకములో ఎంతటి నవచైతన్యము కలిగింది! స్త్రీలు దేశములో పురుషులతో పాటు సమానధీమాలో సాగిపోతున్నారు. అటు పేరచ్యూటునుండి దిగటమేనా యిటు సప్త సముద్రాలు దాటటమేనా అటు మంత్రిగిరీ, గవర్నరుగిరీ వున్నతాసనాలు అలంకరించటమేనా సాధారణంగా జరిగిపోతున్నవి. యివి అసాధారణము కావనుకోవటములోనే గొప్ప వున్నదన్న సంగతి మీకు తెలిసిన విషయమే. ఒక హరిజనుని ఒకరాష్ట్రానికి ముఖ్యమంత్రి చేశారంటే దానిలో గొప్ప వుంది. కాని, ఓహో మేము హరిజనుని. ముఖ్య మంత్రిని చేశామంటే ఆ గొప్ప కాస్తా పోతుంది. అలాగే స్త్రీలు ఇది చేస్తున్నారు అది చేస్తున్నారంటే ఆ గొప్పతనముండాలంటే స్త్రీ లింతవున్నత స్థానములలంకరిస్తున్నారని చెప్పుకోకూడదు- కాబట్టి విరమిద్దాము.

కాని యిక్కడో చిన్నచిక్కు వస్తున్నది. స్త్రీలేమీ అబలలు. కాని రాజ్యాంగము ప్రకారము అన్నివుద్యోగాలూ చేస్తున్నారు. అది సరే--నిరుద్యోగసమస్యలో సతమత మవుతున్న రోజులలో వీరు కరువులో అధిక మాసము లాగా తయారైనారు. పైగా యివన్నీ గాక కొన్ని ప్రత్యేక అర్హతలు, లాభాలూ పొందుతున్నారు. బొత్తిగా ఇదిగావుంది వీళ్ల సంగతి అంటున్నారు కొందరు గడుగ్గాయిలు- బస్సులో ప్రత్యేకపు చోట్లు ఎందుకు? రైళ్లలో ప్రత్యేకపు పెట్టెలెందుకు? కొన్ని సంస్థలలో ప్రత్యేక స్థానములెందుకు--యిదే వారి ఘోష. ముందు వెనుకలు ఎరుగని కుర్రకుంకల మాటలు ఆక్షేపిస్తూ కూర్చుంటే పుణ్యకాలముకాస్తా దాటిపోతుంది. ఈ ప్రత్యేకతలు లేకపోతే సమజనాభాగాల ఆడవారి అన్ని స్థానాలు ఆక్రమించుకుంటే కలిగేవుపద్రవము వీరుఎప్పుడూ ఆలోచించి వుండరు- యివి పురుషులకు బంధాలు కావు. స్త్రీలు పరిమితులు దాటకుండా వుండటానికి వారికి స్వర్ణశృంఖలాలు.

కె. లక్ష్మీరఘురామ్

సరే కుర్ర కుంకల మాటకేమి? మామాట వినండి- అంటున్నారు ప్రబుద్ధులు—సరే ఏమిటయ్యా మీగోడు అంటే— 'చాలీచాలని జీతాలతో మేము ఏవీలేక ఆఫీసునుండి యింటికీ యింటి నుండి ఆఫీసుకీ గానుగ ఎద్దులవలే తిరుగుతూవుంటే మా సతీమణులకు చందాలట; చందాలు డబ్బు కావాలని మమ్ముల విసిగిస్తున్నారు. అసలీ మహిళాసమాజాలెందుకు? వీరు చందాలు కట్టటమెందుకు? ఏదో డబ్బున్న వాళ్ళు కాలక్షేపానికి ఈ సమాజాలకు వెళ్ళినా ఫరవాలేదుకాని మాలాంటి మధ్య రకపు కుటుంబీకులకు యివన్నీ ఎందుకు- అని కాస్త సేపు సవినయ్యంగా, మరి కొంతసేపు బెదరిస్తూ వల్లిస్తున్నారు. మహాపెద్ద గృహస్తులు-అసలది గదీ విషయము ముసుగులో గ్రుద్దులాటనే ఎందుకు? 'స్త్రీలు మహిళా సభలకు వెళ్ళటమెందుకు? అదీ అసలు సమస్య.

నిజమే. స్త్రీలు మహిళా సమాజాలకు వెళ్ళటమెందుకు? హక్కుల కొరకు నడుములు కట్టి యుద్ధము చేయవలసిన రోజులు దాటిపోయినవి. యింక మహిళా సమాజాలెందుకు? నిజమే- అవసరములేదు. స్త్రీలకు అన్ని హక్కులు హంగులు ఏర్పడినవి. నవచైతన్యము నృత్యము చేస్తున్నారు- కాని మరి చాలీచాలని జీతాలతో కాలక్షేపము చేస్తూవుంటే గృహిణి చూడలేక. చేదోడు వాదోడుగా వుందామని ఏ కుట్టో, ఏ చేతి వృత్తో నేర్చుకుంటే దాని వల్ల లాభమెవరికి?

మహిళా సమాజానికి సభ్యత్వము కట్టనిది యీ కుట్టు, చేతివృత్తులు నేర్పరు. అప్పుడు ప్రభుత్వము నేర్పవలసి వుంటుంది. ప్రభుత్వాన్ని కాస్త పంచవర్ష ప్రణాళికలను తాపీగా ముగించనియ్యండి. ఆ తరువాత అలాంటి వసతులన్నీ ప్రభుత్వము చేస్తూవుంటే మహిళా సమాజాలు వాటి తలుపులకు తాళాలు వేస్తవి. అలాగే శిశు కేంద్రాలు, ప్రసూతి కేంద్రాలు, శరణాలయాలు, శిశు పోషణాలయాలు నడుపుతున్న సంస్థలు ప్రభుత్వము ఈ బాధ్యతలు వహించగనే తమ పని తప్పిందని హాయిగా కాలక్షేపము చేస్తారు. అయ్యగారి అమ్మాయికి వుద్యోగము, చెల్లెలికి వుద్యోగము, భార్యకు వుద్యోగము కావాలి కాని వీరికి చదువు సంధ్యలునేర్పిన మహిళా సమాజాలు వద్దు- ఏరుదాటి తెప్పకాల్చిన వైనముగా వుంది! త్వరలోనే ప్రభుత్వము ఈ స్వచ్ఛంద సేవా సమాజాలు చేయుచున్న కార్యక్రమములు! కొనసాగిస్తే అప్పుడు మహిళాసమాజాలెందుకు-

అదేగాక ఈ మహిళా సమాజాలు నడపటము సులభముగాదు. యిదివరలో కష్టమైనా, కఠినమైనా ఆదొక సేవగా తలచి కొందరు మహిళలు దీక్షగా తమ సేవాకార్యక్రమమును కొనసాగించారు. అదే యిహమూ పరమూ అనుకున్నారు. అదే మాధవసేవని తలచారు. కాని యిప్పుడు ఈ 'సేవ' అనేమాటే ఎబ్బెట్టుగా తయారైంది. 'సేవ, ఎవరికి? ఒక్కొక్కరి పక్షంలో అది తమ స్వాయంసేవగా తయారైంది. మరి కొందరి పక్షములో అది తమవినోదము విలాసముగా తయారైంది. అంతేగాక ఈ సేవ పొందేవారెవరూ? యింటిలోతిని యింటి వాసాలు లెక్క బెట్టేవారు ఎక్కువైనారు. పోనీలే వాళ్ళ సంగతి మనకెందుకు మన ధర్మము సేవ చేయటము, కాబట్టి సేవచేద్దాము తరువాత ఫలితాలుదైవాధీనము అనుకుంటే వేదాంతము బాగానే వుంటుందిగాని, చేద్దాము. చేద్దామంటే సరిపోయిందా! చేయటానికి డబ్బు కావద్దూ. ఈడబ్బు ఏలావస్తుంది? మళ్ళీ చందాలకు బయలు దేరాలి. ఈ చందాలు ఎవరిస్తారు రాజపోషకులు, మహారాజపోషకులకు స్వస్తి చెప్పాముగా. కనుక మళ్ళీ సామాన్య కుటుంబికుడినే 'దేహి' అనాలి. యివ్వనమ్మ ఎట్లాగూ

యివ్వదు. యిచ్చేవాళ్ళను మళ్ళీ మళ్ళీ అడగాలి. చందాలడగటము ఏమన్నా సులభమని ఎవరన్నా అనుకుంటూవుంటేమాత్రము మీరు చాలా పొరబడుతున్నారు. ఆవేళ బలిచక్రవర్తి ఏమన్నాడో జ్ఞాపకముందోలేదో మీకు. వామనుడు మూడు అడుగులు నేలడిగితే! మంత్రి సత్తముడు తన నిజవృత్తి ధర్మప్రకారము "...... బొంకవచ్చు నఘము పొందడధిప" అని నేరుగా చెప్పాడు. అప్పుడు బలిచక్రవర్త్యయ్యా సావధానుండై, మందహాసము చేస్తూ "ఆదన్ శ్రీసతి ...... నూత్నమర్యాదం జెందు కరంబు గ్రిందగుట... మేల్ గాదే... అన్నాడు అలాగా యిచ్చే దాత చెల్లని ఏగాణీ యిచ్చినా చందా పుచ్చుకునే చెయ్యి క్రిందుండటము వల్ల ఆత్మగౌరవానికి ఎంత న్యాయమో (సంఘసేవ చేస్తాము చేస్తామని వుబలాటపడేవారు) వూహించగలరని తలుస్తాను. ఒక్కొక్కప్పుడు ఈ చెల్లని ఏగాణీతో (క్రిందున్న) అందులో కంకణ హస్తమయితే) చేతిలో ఏటంబాంబులు కూడా పడే మహా వుపద్రవ మున్నది.

కాబట్టి ఈ రోజుల్లో సంఘసేవ నిజంగా చేసే స్త్రీలకెవరికీ యింకా చేయాలనే కాంక్ష లేదు. ఎప్పుడు ప్రభుత్వము చేతులో ఈ బాధ్యత పెట్టుదామా అని చూస్తున్నారు-మీరెందుకు మీరడగవచ్చు-అడగకపోతే సందేహము కలుగవచ్చు- నిజంగా ఎందుకు మానుకోరంటే- వాన భయము- మహా చెడ్డ భయము- తాము చేసికిదంతా పిల్లకారు వచ్చి రసాభాసచేస్తారని మహా చెడ్డ భయము- మన రాజకీయ వేత్తలు శ్రీ పండిత నెహ్రూగారి నుండి చోటా రాజకీయ వేత్త వరకూ ఈ భయముతోనే వాడలి పోతున్నట్లు, ఈ సంఘసేవకురాండ్రకు భయము, భయమా అని మీరడిగేరు. చప్పున కాదంటారు. మీరే కనిపెట్టిచూడండి. కావాలంటే! కాని మనమిప్పుడు చేయవలసింది, చేయగలిగింది, ఏమిటి? ప్రభుత్వము రామరాజ్యము స్థాపించే వరకూ మనకు ఈపని తప్పదు. అయితే అప్పుడు చెప్పకుండాను మహిళా సమాజపు కథ...అనగనగా అని. మరప్పుడు దాకా ఆగుతారుగా! ★



మహాశ్వేత

[మహాశ్వేత తరళిక ప్రవేశం]

మహా : (నిట్టూరుస్తూ) తరళికా,

తర : ఏమిటి మహాశ్వేతా. అలా నిట్టూరుస్తున్నావు.

మహా : చల్లని ఈ వసంత సాయంత్రంపూట ఎంతిహాయిగా పాడుకుంటున్నారే వాళ్ళు.

తర : అవును. మనలాగే వాళ్ళూ ఈ అచ్ఛోదసరస్సుకు వాహ్యాళికి వచ్చారు. నూతనదంపతులు కావచ్చు పాడుకుంటూ హాయిగా విహరిస్తున్నారు.

మహా : పాటబావుంది . మరి ఈ సాయంత్రం పూట మరో విశేషం ఏమిటో చెప్పు

తర : విశేషమా విశేషం ఇంకేముంది. రకరకాల పూలతో. పండ్లతో ఈ వనం ఎంతో ఇంపుగా ఉంది. సరస్సునిండా తామరలూ, కలువపూలూ. వాటిలో నూ. ఎఱ్ఱతామరలూ. తెల్ల తామరలూ, కలువలలో ఎఱ్ఱ కలువలూ. నల్లకలువలూ.

మహా : అవన్నీ సరే కాస్త గట్టిగా ఇలా ఊపిరిపీల్చి చూడు. (ఉచ్ఛ్వసిస్తుంది)

తర : (ఊపిరిపీల్చి) ఏముందీ చక్కని పూల పరిమళం.

మహా : నీకు ఘ్రాణశక్తి తగ్గిందే ఇలాంటి పరిమళం ఎప్పుడైనా యీ వనంలో అనుభవించావా?

తర : అదా, ఏదీ, (ఊపిరిపీల్చి) మహాశ్వేతా, నిజంగానే ఇదేదో కొత్తపరిమళమే, ఈ పరిమళం ఎన్నడూ కనీవినీ ఎరుగను.

మహా : ఎంత మనోహరంగా ఉందీ పరిమళం, నవనాడుల్లో, హృదయంలో క్రొత్తఉత్సాహాన్ని, ఆవేశాన్నీ. కల్పిస్తున్నది యీ పరిమళం.

తర : అదిగో తూర్పు కొండమీదికి చంద్రుడు ఆరోహించిఉన్నాడు. ఈ చంద్రుడి వెన్నెల్లో పరిమళం ఉద్భవింపలేదు కదా.

మహా : వేళాకోళం చేస్తున్నావులే తరళికా. చంద్రునిలో కాంతి ఉంటుందిగాని పరిమళం ఉంటుందా?

తర : వెన్నెలకు పరిమళంకూడా ఉంటే, ఎంత బావుంటుందో ఊహించు.

మహా : అలా ఊహించడం నా వల్లకాదమ్మా. ఈ పరిమళం మనలోకంలో ఏ పుష్పానికీలేదు.

తర : మనలోకంలో మాత్రం మనం ఎన్నడూ ఎరుగని పూలు ఉండకూడదా?

మహా : నేను ఎరుగనిపూలు ఉంటాయంటే నమ్మను. ఈ సౌరభం ఏ నందన పుష్పందో అయి ఉండాలి .

తర : ఐతే యీ సువాసన ఈ తూర్పు వైపు నుంచి వస్తున్నది అటువెళ్ళి చూతాంపద . చక్కగా వెన్నెల్లో కొస్త విహరించినట్టూఉంటుంది.

మహా : పదపోదాం

తర : (కొంచెం గుసగుసగా) ఏమే మహాశ్వేతా ఈ పొదలోంచే ఆ పరిమళం గుమ్మ మంటున్నది. ఈ పొదలో ఎవరో ఇద్దరున్నారు ఇలారా, ఇక్కణ్ణించే వాళ్ళని చూతాం.

మహా : ష్ చప్పుడుచేయకు .(నిశ్శబ్దం)

(పుండరీకుడు కపింజలుడూ ప్రవేశం)

పుండ : కపింజలా?

కపింజలా : ఏమిటి పుండరీకం. అలా చంద్రునిలోకి తదేకధ్యానంగా చూస్తున్నావ్. పుండరీకం ఎప్పుడైనా చంద్రునివైపు చూస్తుందా!

పుండ : తామర ఎప్పుడూ సూర్యునికోసం ఆరాటపడడం నిజమే కాని నేను బ్రాహ్మణుల మునికుమాణ్ణి. నేను పుండరీకుడైనంత మాత్రాన కలువల రేడైనంత చంద్రుణ్ణి చూడ్డం మానుకో మంటావా.

కపిం : ఏదో చమత్కారానికిఅన్నానులే అయినా నువ్వెన్నడూ ఇలా చంద్రునిలోకి ఇంత దీర్ఘ ఆలోచనతో చూడలేదు కనుక అడుగుతున్నాను. అసలు నువ్వు నందన వనంలో ఈ పారిజాత పుష్పాన్ని చెవిలో జెక్కుకున్నప్పటి నుంచి అదోలా అయిపోయావు.

పుండ : అదోలా అవడమేమిటి? ఈ పుష్పం నా శరీరాన్ని తాకగానే నాలో ఎక్కడలేని ఉత్సాహం. ఉబలాటం ..

కపింజ : ఉల్బణం ఉద్రేకం ఉల్లాసం.. .ఇదంతా మరే విలక్షణం కాదు ! ముఖ్యంగా మునికుమారునికి ఇవన్నీ పనికిరావు.

పుండ : మునికుమారుడు చంద్రునిలోకి చూడకూడదా, పూలు ధరించకూడదా కపింజలా.

కపింజ : మహా చక్కగా ధరించవచ్చు కాని ఈపూలు యీ వెన్నెలరేడు. ఆలుకావాలని ఆరాటపెడతాయి తెలిసిందా. చంద్రుడంటే ఏమిటనుకున్నావు? చల్ల చల్లగా హృదయాలలో స్త్రీపట్ల అనురాగాన్ని పొటమరింప జేస్తాడు.

సిద్ధాంతాలు నాకు తెలీవు కపింజలా, అయినా
ంలో ప్రణయం అంకురిస్తే ప్రళయంగా
వలసిన అవసరం నాకేమీ కనపడటంలేదు.

ం మునులమయ్యా మునులం ... కాషాయ
ధరించి కమండలువు చేతబూని కౌమారి
వుడ్ని మనసులో నిలిపి, తపస్సు, చేయవలసిన
తెలిసించా.

తా తెలుసు... అ శివుడు అర్ధనారీశ్వరుడు,
లో గంగమ్మ.

ికి దానికే సరిపడ్డ జవాబులు చెబుతున్నావు
ఉంది. అచ్ఛోదన సరస్సులో సంధ్యవార్చు
పడదాంపద. శివోహం.

[మహాశ్వేత కిలకిలానవ్వుతారు]

రది నవ్వుతున్నారు.

లే వసంతరుతువు అందులో వెన్నెలరాత్రి ఆ
చ్ఛోదన సరస్సు తీరంలో వున్నాం. అసలిది
ోకం... ఇక్కడ అమ్మాయిలకేం కొదవ?
మేనక, తిలోత్తమలను తలదన్నిన రమణి
ఉంటారు. అచ్చం చంద్రుణ్ణి మలచి చంద్ర
తయారు చేశాడా బ్రహ్మ అన్నట్టుంటారు.
ద్రుణ్ణే మలచి చంద్రముఖులనా? (కిల కిలా
ఎవరది?

ుమారులకు నమస్కారములు.

మేవ వివాహ ప్రాప్తిరస్తు ఎవరమ్మా నీవు
యజమానురాలికి వివాహంకాందే ముందుగా
ూ ఆశీస్సులు?

యజమానురాలెవరు?

శ్వేత-గంధర్వపతి హంసులవారి కుమార్తె.
ాశ్వేత! ఎంత చల్లని పేరు.
ంతకూ ఆమె ఏది?

ం ఆ గురివింద పొదలో సిగ్గు ముసుగుతో
ది. ఇటువైపునుంచి అతి మనోహరమయిన
రిమళం రాగా ఆ పుష్పం ఎక్కడిదో చూతా
రం వచ్చాం,

వ్వా, మా పుండరీకుని చెవిలోని పారిజాతం
దా.

అదే కావచ్చు.... శ్వేతా మహాశ్వేతా.
ారాన్నుంచి) అ.

తరళి : ఇలారా.

మహా : యేమిటే?

తరళి : మొదట వీళ్ళకు నమస్కారం చేయి. ముని కుమారులు.

మహా : నమోవాకములు.

పుండ : శుభమగుగాక కల్యాణీ,

తరళి : ఈమే మహాశ్వేత. చిత్రరథ మహారాజుల వారి కూతురు.

పుండ : మహాశ్వేత -చంద్రమండలాన్ని కరగపోసి అందులోని వెన్నెలతో పోతపోసిన అతిలోక రమణీయ మూర్తి మహాశ్వేత.

మహా : అంత సౌందర్యం నాలోఎక్కడిది మునికుమారా?

పుండ : నిన్ను చూడగానే నాలోని మౌనవత్వం నశించింది నేను వాచాలుణ్ణి అయి నీ సౌందర్యాన్ని గూర్చి ఎంత వర్ణించినా పూర్తిగా చెప్పలేను.

తరళి : మీ కర్ణావతంసమైన పారిజాతగుచ్ఛం మా మహాశ్వేతను ఇంతదాకా లాక్కొచ్చింది.

మహా : మీ తేజోమూర్తిని నా మనస్సున హత్తుకొంటున్నాను స్వామీ.

పుండ : శ్వేతా ఈ పారిజాతం కావాలా. ఇదిగో తీసుకో ఉండు నీ చెవిలో చెక్కుతాను.

మహా : మహా ప్రసాదం.

కపింజ : ధన్యురాలవు మహాశ్వేతా. మా పుండరీకుడు చతుర్దశినాడు మహాశివుణ్ణి ఆరాధించి తిరిగివస్తూ నందన వనంలో దిగితే, నందన వనలక్ష్మి ఈయనకు ఈ దేవ పారిజాతం బహుకృతి ఇచ్చింది.

మహా : నందన వనలక్ష్మి బహూకరించిన యీ కర్ణావతంసం—

పుండ : నీ చెవిని అలంకరించడం కంటె కావలసింది ఏముంది?

మహా : స్వామీ, మీరు నా చెవిలో ఈ పారిజాత కుసుమాన్ని చెక్కుతున్నప్పుడు మీ చేతిలోని అక్షమాల జారిపడిపోయింది. ఇదిగో తీసుకోండి.

పుండ : మహాశ్వేతా, నా జీవితవనంలో ఇరవైఐదు సంవత్సరాల తరువాత యీ నాడు వసంతరుతువు ప్రవేశించింది. కొత్త పరిమళాలతో. కొత్త ఊహలతో నా మనస్సు గంతులు వేస్తున్నది.

మహా : స్వామీ. మీరు నాకు దయచేసిన యీ పారిజాత కుసుమం నన్ను గంధర్వలోకంనుండి నందన వనానికి

తీసుకొనివెళ్ళింది. నాలో అలౌకిక అనుభూతుల్ని కలిగిస్తున్నది. మీ ముఖంలోని బ్రహ్మ తేజస్సు నాకు ఆరాధ్యం.

(దూరం నుంచి) "శ్వేతా, శ్వేతా" (అని ఒక వృద్ధస్త్రీ పిలిచినచప్పుడు)

తరళి : శ్వేతా, గౌరవమ్మగారు పిలుస్తున్నారు. రాత్రి అయింది పోదాం పద.

మహా : అమ్మ పిలుస్తున్నదా. ఎలాగా?

పుండ : వెళుతావా మహాశ్వేతా?

మహా : వెళ్ళడానికి కాళ్ళాడడంలేదు. ఎలా వెళ్ళను?

తరళి : పోదాంపద . అమ్మగారు కోప్పడతారు. —

మహా : శెలవివ్వండి స్వామీ.

పుండ : మహాశ్వేతా.

♦ ♦ ♦

కపింజ : పుండరీకం- నీ మెళ్ళో అక్షమాల ఏదీ?

పుండ : ఇదేమిటీ అక్షమాలకాదూ, అలా కంగారు పడతావేం—

కపింజ : కాదయ్యా కాదు—ఇది ముత్యాల హారం- మహాశ్వేత పట్టికెళ్ళింది నీ అక్షమాల.

పుండ : అరె, నిజంగానే, ఇది నాఅక్షమాలకాదే. కాని ఈ ముత్యాలహారం నా అక్షమాలకన్నా కోటిరెట్లు విలువైనది.

కపింజ : మన తపస్సు భగ్నం చేయడానికి రాక్షసులు పంపిన కామరూపిణిలాఉంది-ఈ మహాశ్వేత. లేపంటే ఆ అందం. చందం అఖిలలోకాల్లో ఎక్కడా?

పుండ : (మాటకు అడ్డంవచ్చి) అలాఅనకు...మహాశ్వేత ఒక్క క్షణంలో నా హృదయ సింహాసనాన్ని ఆక్రమించిన ప్రణయదేవత... ఆమెను అలాఅనకు. అయినా పొరపాటున నాఅక్షరమాలబదులు తన ముత్యాలహారం నాకు అందించినందుకు ఇంత వ్యాఖ్యానం పనికిరాదు కపింజలా.

కపింజ : నమ్మను నేను నమ్మను...ఇదేదో మాయ.-లేనిది నీ కౌమారి లగ్నమైన మనస్సు ఇలా కామినీ లగ్నం కావడం ఆశ్చర్యంగా ఉంది. అసలు యీ పరిసరాలన్నీ అపవిత్ర ప్రదేశాలుగా కనిపిస్తున్నాయి. వెళ్ళిపోదాం పద....

పుండ : అడుగు కదల్చలేను కపింజలా, యీ అచ్ఛోధన సరస్సు తీరంలోని వనభూములు నాకు నూతనానుభూతిని కలిగించిన పుణ్య స్థలాలు. ప్రణయాధి దేవతయైన ఆ మహాశ్వేతను చూడందే నేను ఒక్క క్షణం జీవింపలేను.

కపింజ : ఆశ్చర్యంగా ఉంది. క్షణంలో నీ మనస్సును దోచుకుని వెళ్ళిపోయిన ఆ మహాశ్వేతను తిట్టనా, దీవించనా?

పుండ : దీవించు నాలో అమృత దీపాంకురాన్ని మొలిపించిన ఆ అతిలోక సుందరిని నిందించడానికి నీకు నోరు ఎలా ఆడుతుంది నాయనా?

కపింజ : బాగానే ఉంది. మరిప్పుడు ఏమంటావు?

పుండ : నాకు నీవు అత్యంత ఆప్తమిత్రుడవు. నీవు నా ప్రాణం కాపాడాలి. ప్రేయసీలగ్నమైన నా ప్రాణం వియోగంవల్ల అల్లాడిపోతున్నది. నేను ఈ బాధ భరింపలేను.

కపింజ : ప్రాణాపాయస్థితిదాకా తెచ్చిందన్నమాట ఆమె

పుండ : అక్కడ నా మహాశ్వేత. నాకోసం ఎంత ఆరాటపడుతుందో?

కపింజ : కావచ్చు మరి ఇప్పుడు నేను ఏం చెయ్యాలో నాకు బోధ పడడంలేదు. కాస్త కర్తవ్యబోధ చేయి. ఆలోచిద్దాం.

పుండ : ఈ హారం తీసుకుని మహాశ్వేత ఇంటికి వెళ్ళు. ఎవరన్నా నీ రాకకు కారణం అడిగితే మహాశ్వేత అచ్ఛోధన సరస్సువద్ద యీ అమూల్య మౌక్తికహారం పారేసుకుంది. నేను ఆదారిన వెళ్ళుతుంటే నాకు దొరికింది ఇద్దామని వచ్చానను. ఎలాగైనా ఆమెను కలుసుకుని నా బాధ తెలియజేయి. చూసు ఒక్కమాఱు ఇటువచ్చి దర్శన మివ్వమను.

కపింజ : సరే హారం ఇలాతే.

పుండ ; చల్లని యీ ముత్యాలహారం ఆమె వెచ్చని వక్షస్థలంమీద నివసించి ఆమె హృదయాన్ని ఎరిగినది. ఈ హారం నా మెడలోఉంటే కొంచెంగానైనా మనశ్శాంతి కలుగునేమో అనుకున్నాను. కాని యీ హారాన్ని కూడా తిరిగి పంపించేయవలసి వస్తున్నది. హతవిధీ.

కపింజ : నువ్వు దుఃఖపడకు. మనస్సును కాస్త కుదుటపర్చుకో నేనువెళ్ళి యీ మౌక్తికహారం ఇచ్చేమిషగా ఆమెకు నీ బాధంతా చెబుతాను. ఆమెను తీసుకు రావడానికి ప్రయత్నిస్తాను.

పుండ : అప్పుడే వెళ్ళకు. మహాశ్వేతకు నేనులేఖ వ్రాసి ఇస్తాను. ఆ గానుగాకులతో కాస్త సిరా తయారుచేయి నా ఈ ఉత్తరీయావలం చింపి ఒక చిన్నలేఖవ్రాస్తాను.

(మహాశ్వేత తరళిక గౌరి)

గౌరి : అమ్మాయి, మహాశ్వేత.

మహా : ఏమిటమ్మా.

గౌరి : సరస్సు ఒడ్డున నీ ముత్యాలహారం పోగొట్టుకున్నా వటగా ఆ మధ్య.

మహా : ఆ, ముత్యాలహారమా, లేదే -ఉందమ్మా.

గౌరి : ఏముంది నీమొహం. హారం దొరికిందని మునికుమారుడు తీసుకువచ్చాడు. అవతల గదిలోఉన్నాడు వెళ్ళి చూడు నీదేనేమో పాపం. దొరకగానే పట్టుకొచ్చాడు మునికుమారుడు. ఇంకెవరికైనా దొరికితే తెస్తారా విలువైన హారం.

తరళి : మహాశ్వేతా, ఇటురా.

మహా : ఏమిటే.

తరళి : ఆరోజు మనకు కనిపించిన మునికుమార్లో రెండోవాడు.

మహా : కపింజలుడా?

తరళి : అవును-అతను వచ్చాడు నీవు ఆనాడు ఇచ్చిన ముత్యాల హారం తెచ్చాడు.

మహా : ఎందుకు తెచ్చాడంటావు?

తరళి : ఏమో నీవే మాట్లాడు.

మహా : సరె పద

కపింజ : మహాశ్వేతకు మా ఆశీర్వాదములు.

మహా : ధన్యురాలను మునికుమారా.

కపింజ : కొంచెం ఇలా ప్రక్కకురామ్మా.

మహా : నా స్వామి బావున్నాడా.

కపింజ : ఏమి క్షేమం. నీకోసం కుమిలి. కుమిలి సగమైనాడు, పండైనా తినడు. పచ్చి మంచినీళ్ళమీద బ్రతుకుతున్నాడు. నిన్ను చూడంది జీవింప లేనన్నాడు. ఇదిగో ఈ లేఖ పంపించాడు.

మహా : ఏదీ (దుఃఖంగా) మహాశ్వేతా !

తమ్మితూడని ముత్తాసరమ్ము కోరకు
పరుగులిడివచ్చు కలహంస వంటి నన్ను
నీ కొరకు కంటనీరిడు శోకమతిని
మదనుడీరీతి బాధాసమాధి గూల్చె

తెల్లతామర తూండ్లవంటి ముత్యాలహారాన్ని చూచి హంస ఆశతో వచ్చినట్టు మన్మధుడు నీ వశంగా నన్ను ఈ స్థితికి తెచ్చాడు.

ఇట్లు
నీ పుండరీకుడు

అయ్యో. (ఏడుస్తుంది)

కపింజ : దుఃఖించిలాభం లేదమ్మా. నిజమైనప్రేమ అలాగే ఉంటుంది. నిజమైన ప్రేమికులు ఇలా అష్ట కష్టాలూ పడవలసిందే. ప్రేమమార్గం కంటకమయం. సహించాలి తప్పదు. అన్నట్లు నువ్వు వీలైనంత త్వరగా అతనికి కనపడాలి. లేకపోతే అతని ప్రాణాలు దక్కవు ఎలాగో వీలుచేసుకుని యీ రాత్రికి అచ్ఛోధసరస్సు ఒడ్డునగల గురివింద పొదనైపున

మహా : (దుఃఖంగా) ఎలారాను? ఈ కారాగృహంవంటి మేడలోంచి ఎలా తప్పించుకురాను? దైవమా, నాలో యీ ప్రేమాంకురం ఎందుకు పాటమరింప జేశావు? నా మూలంగా నాస్వామి హృదయంలో ఈ వియోగాగ్నిని ఎందుకు రగిల్చావయ్యా. సంతతం శివధ్యాహ్నంలోఉండే నా స్వామికి నా క్షుద్ర సౌందర్యంమీద కాంక్ష ఎందుకు కలగాలి. ఇదంతా కర్మ. కపింజలా. నా స్వామికి ధైర్యం చెప్పేభారం నీది గుండెపగలకుండా చూడు. నేను వీలైనంత త్వరగా వస్తాను.

కపింజ : మంచిది. నేను వెళతాను. ఆలస్యమైతే ఒంటరితనాన్ని సహించలేక అతనికోమల హృదయం బ్రద్దలై పోతుంది. వస్తా.

మహా : వెళ్ళిరండి తరళికా తరళీ.

తరళి : ఏమిటమ్మా.

మహా : నా స్వామి వ్రాసిన యీ లేఖ ఎవ్వరికీ కంటపడకుండా దాచి ఉంచు. ఈరాత్రి ఎలాగైనా సరే అచ్ఛోధసరస్సుకు మనం ఇద్దరం వెళ్ళాలి. తప్పదు,

తరళి : ఎలా వెళతాం? నాకు భయంగాఉంది నాన్నగారికి తెలిస్తే?

మహా : ఎలాగే తరళీ.

తరళి : నేను ఆలోచిస్తా. నీవు పడుకో, అవకాశం చూచి నిన్ను లేపుతా.

◆ ◆ ◆

(కపింజలుడు - పుండరీకుడు)

పుండ : వచ్చావా, కపింజలా. ఏదీ, ఏదినా మహాశ్వేత?

కపింజ : నువ్వు ఇలా గాబరాపడితే ఎలా చెప్పాలివస్తుంది రాజసౌధంలోనుంచి బయటకు వెడలడం ఎంత కష్టం! నేను ఆ సౌధంలోకి ప్రవేశించేవరకు తలప్రాణం తోకకు వచ్చింది.

పుండ : నాలేఖ అందించావా.

కపింజ : ఇచ్చాను. ఎన్నో సార్లు చదువుకుని ఆ లేఖను తన కన్నీళ్ళతో తడిపింది పాపం- ఆమె బాధకు అంతు లేదు.

పుండ : నేను ఆమె కోసం ఇలా ఏడ్చి ఏడ్చి ఇక్కడే నశించి పోతాను.

కపింజ : అలా అనకు, దైవం అన్నీ చక్కపరుస్తాడు. మహాశ్వేత యీపాటికి బయలుదేరి ఉండాలి. కొంచెం ధైర్యం తెచ్చుకో.

పుండ : ధైర్యం తెచ్చుకునే శక్తి నాలో ఇక లేదు. నన్ను మరణింపనీ.

కపింజ : అలా అనకు పుండరీకా.

పుండ : మహాశ్వేతా మ....హా....శ్వే....తా.

కపింజ: పుండరీకా. పుండరీకా....మాట్లాడవేం ..అయ్యో నన్ను విడిచి వెళ్ళిపోయావా. పుండరీకా.

♦ ♦ ♦

(మహాశ్వేతా– తరళిక ప్రవేశం)

తరళి : మహాశ్వేతా

మహా : ఏమిటే?

తరళి : పిచ్చిదానిలాగా అలా చూస్తావేం.... పదపోదాం. అర్ధరాత్రి అవుతున్నది....అంతా నిద్రలో ఉన్నారు.

మహా : యీ వెన్నెల్లో ఎలా పోతామే?

తరళి : ఏం ఫరవాలేదు.... తెల్లని పట్టుదుప్పటీ కప్పుకొని వెనక దొడ్డిగుండా వెళిపోదాం....పద....పద.

మహా : పద తరళీ నా యెడమ కన్ను అదురుతోందే ...ఏదో ఉత్పాతం సంభవించేట్టుంది. నాకు చాలా భయంగా ఉంది.

తరళి : ఇలాటి సమయాలలోనే ధైర్యంగా ఉండాలి మరి మాట్లాడకు....ఇలా రా.

మహా : ఇంకెంత దూరమే? నా కాళ్లు తడబడుతున్నవి....

తరళి : మాట్లాడకు....అదిగో కాపలావాడు ఒళ్లు విరుస్తున్నాడు.

మహా : పద పద....అదిగో కపింజలుడు

కపింజ : ఎంత దౌర్భాగ్యం ఎంత దౌర్భాగ్యం!

మహా : స్వామీ.

కపింజ : ఇంకెక్కడి స్వామి మహాశ్వేతా శోకాగ్నిలో కాలి చల్లారిపోయాడు పుడరికుడు.

తరళి : అయ్యో విధీ.

మహా : నా కారణంగా నీ ముని వృత్తిని విడిచి, ఇల వియోగాగ్నిపాలై ప్రాణాలు కోల్పోయావా స్వామి ఎంత పాపిని నేను. నేనూ నీతోనే మృత్యుమందిరంలో ప్రవేశిస్తాను.

తరళి : అలా అనకమ్మా.

కపింజ : మహాశ్వేతా. నీకు ఎంత దుర్గతి తెచ్చిపెట్టాడు దైవం. పెళ్లి కాకముందే ఈ వైధవ్యమా.

తరళి : మనస్సు చిక్కబట్టుకో అమ్మా. మహాశ్వేతె అదిగో ఆకాశంలోనుంచి ఎవరో దిగివస్తున్నాడు.

కపింజ : తెల్లని తలపాగా చుట్టుకొన్నాడు.

తరళి : మెళ్లో నక్షత్రమాల.

కపింజ : చెవులకు రత్నకుండలాలు .... ఆజానుబాహు: చంద్రమండలంలోనించి ఇటే వస్తున్నాడు....ꢂ మిత్రుణ్ణి జీవింప జేస్తాడా.

పురుష కంఠం : (వికటంగా నవ్వి) శాపకారణంగా మిత్రున్ని తీసుకోవడానికి వచ్చాను. భద్రంగా దా వుంచుతాను.

మహా : కరుణించు-కరుణించు. నా భర్తను నాకు వదపెట్టు. ఆయన కళేబరాన్నైనా నాకు దక్కనీ.

పురుష : శాంతించు కళ్యాణీ. నీవు నీ భర్తను త్వరలో కలుసుకుంటావు. నీవుమాత్రం ప్రాణాలు విడువకు. నీ శుభం కలుగుతుంది.

కపింజ : కర్కోటకుడా. నీ మాటలు నమ్మలేను. మిత్రుని నాకు వదిలేయి.

పురుష : నన్ను అడ్డగించకు....వెళ్లనీ.

కపింజ : అలాగైతే నేనూ నా మిత్రునితో నీవెం వస్తా....

తరళి : అయ్యో, అయ్యో, కపింజలుడు కూడా ఆకా లోకి వెళ్లిపోతున్నాడు.

మహా : నన్ను కూడా తీసుకుపో తండ్రీ, దయామయా నన్ను కూడా తీసుకుపో.

(ఏడుస్తుంది.)

తరళి : ఎంతపని జరిగింది శ్వేతా.

మహా : ఇంక నేను జీవించను—ఈ అచ్ఛోద సరస్సుల పడి చస్తాను.

తరళి : దేవతా వాక్యం వినలేదా అమ్మా. నీ భర్త నీకు త్వరలో లభిస్తాడనీ, మరణించవద్దనీ చెప్పలేదూ. ఏ శాప కారణంగానో ఇలా జరిగి ఉంటుంది.

మహా : దేవతలు సైతం మా కలయికను సహించలేదు.

తరళి : కర్మను కాదనగలమా. పోదాం పద అమ్మా ఇంటికి.

మహా : ఇంటికా? ఇంకెక్కడి ఇంటికి? నా ప్రియుడే లేని నాడు నాకు ప్రపంచమే లేదు. నా పుండరీకుని ఈ కాషాయాంచల ధరించి, జడలు ముడిచి, బ్రహ్మచారినై కొంతకాలం నిరీక్షిస్తాను. ప్రతి క్షణ మొక యుగంగా, ఈ రకంగా, యాతనపడుతూ కొన్నాళ్ళు గడిపి చూస్తాను.

తరళిక : కపింజలుడు వెంట వెళ్ళాడు శ్వేతా. అతను తిరిగి వచ్చేదాకా వేచి ఉండడం మంచిది. ఇంటికి పోదాం పద.

మహా : ఇంటికి రానంటే రాను. నాకు రక్షకుడు ఆ నాథ శరణుడైన ఆ విరూపాక్షుడే....మన క్రీడా పర్వతం ప్రక్కగాగల విరూపాక్ష దేవుని ఆలయంలో పాశుపత వ్రతం చేస్తాను.

తరళి : అమ్మో, పాశుపత వ్రతమే?

మహా : అవును ...నాకు అదే శరణ్యం... నువ్వు ఇంటికి వెళ్లు తరళీ....

తరళి : నేనూ నీతోనే ఉంటాను, నువ్వు ఒంటరిగా జీవించ లేవు ...పద పోదాం. మహాదేవాలయంవైపు...

మహా : ఓం నమో ఓం నమఃశివాయ ...(ఏడుస్తుంది) ముని కుమారుని ప్రాణాలుగొన్న పాపిని.

తరళి : దుఃఖించి లాభంలేదమ్మా, అదిగో విరూపాక్షా లయం....

(గంటల చప్పుడు విన్పిస్తుంది)

(రేడియో ప్రసారితం) ★

భర్త : నా మాట విను. అన్నంమానేస్తే లావు చిక్కుతావా? భ్రమగాని!

భార్య : లావుతగ్గడానికేం భోజనం మానేయలేదు.

భర్త : మరింకెందుకు?

భార్య : పొట్టి శ్రీరాములు చచ్చి ఆంధ్రం సాధించాడు. నేను కనీసం మోజుపడ్డ చీరనైన సాధించలేనా అని చూస్తున్నాను!
